

తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి పవిత్రోత్సవాలకు అంకురార్పణ

Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్: మహ్మద్ షఫీ అహ్మద్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సోమవారం 16 సెప్టెంబర్ 2024 | విజయవాడ | సంపుటి: 01 - సంచిక : 97 | పేజీలు : 08 వెల రూ.6.50

Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## నేడు 10 వందేభారత్ రైళ్లు ప్రారంభం

**న్యూఢిల్లీ -సూర్య వాస్తవం**

సోమవారం ప్రధాని నరేంద్ర మోడీ మరో 10 వందే భారత్ రైళ్లను ప్రారంభించనున్నారు. వీటిలో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్నాయి. విశాఖ- దుర్గ్, సికింద్రా బాద్- నాగ్‌పూర్ మధ్య కొత్తగా వందే భారత్ రైళ్లు అందు బాటులోకి రానున్నాయి. వీటితో పాటు దేశంలోనే తొలి వందే మెట్రో రైలును కూడా మోడి ప్రారంభిస్తున్నారు. రెండు రోజుల పర్యటన కోసం ప్రధాని మోడి ఆదివారం గుజరాత్‌కు చేరుకోనున్నారు. అహ్మదా బాద్‌కు సమీపంలోని వద్సార్ ఎయిర్‌ఫోర్స్

- మిగతా 2లో..



## రెండు రోజుల్లో సీఎం పదవికి రాజీనామా చేస్తా

### ఢిల్లీ సీఎం కేజ్రీవాల్



**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం:** ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రెండు రోజుల్లో సిఎం పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించారు. లిక్కర్ స్కామ్ కేసులో నిర్దోషిగా నిరూపణ అయ్యేవరకు సీఎం పదవి చేపట్టనని స్పష్టం చేశారు. నవంబర్‌లో మహారాష్ట్ర అసెంబ్లీతో పాటు ఢిల్లీ అసెంబ్లీకి

- మిగతా 2లో..

## నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోయాం

### - వైఎస్ విజయమ్మ



**కామవరపుకోట -సూర్య వాస్తవం :** నిబద్ధత కలిగిన రాజకీయ నాయకుడిని చింతలపూడి నియోజకవర్గం కోల్పోవడం బాధాకరమని మాజీ సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తల్లి వైఎస్ విజయమ్మ అన్నారు. ఏలూరు జిల్లా

- మిగతా 2లో..

# హైడ్రాకు త్వరలోనే చట్టబద్ధత

**హైదరాబాద్-సూర్య వాస్తవం**

హైడ్రాకు త్వరలోనే చట్టబద్ధత లభించనుందని ఆ సంస్థ కమిషనర్ ఎవి రంగనాథ్ అన్నారు. కొందరు హైడ్రా చట్టబద్ధతపై ప్రశ్నిస్తున్నార న్నారు. అయితే ఇది చట్టబద్ధమైనదేనని తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలోనూ.. ఆర్క్ గ్రూప్ సిఎండి గుమ్మి రామ్‌రెడ్డితో వేరువేరుగా మాట్లాడారు. జిఓ 99 ద్వారా 99 ద్వారా జులై 19న హైడ్రాను ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. దీనికి చట్టబద్ధత కల్పిస్తూ అక్టోబర్ నెల లోపు ఆర్డినెన్స్ రానుందన్నారు. విశేష అధికారాలు లభించనున్నాయని వెల్లడించారు. ఆరు వారాల తర్వాత అసెంబ్లీలో కూడా హైడ్రా బిల్లును ప్రవేశపెట్టనున్నారని




చెప్పారు. గ్రేహౌండ్స్, టాస్క్‌ఫోర్స్ తరహాలో హైడ్రా పని చేయనుందన్నారు. మున్సిపాలిటీలు, నీటిపారుదల, రెవెన్యూ శాఖలకు సహకారం అందిస్తామన్నారు. ”పర్యావరణను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించడం ద్వారా ట్రాపిక్, డ్రైనేజ్ ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. గడిచిన నెలన్నర రోజుల్లో 262 నిర్మాణాలను కూల్చివేశాము. గండిపేటలో సర్పంచ్‌లాంటి అనాధికర వ్యక్తులు అనుమతులు ఇచ్చారు. దుండిగల్‌లో పంచాయితీ సెక్రటరీ అనుమతులు ఇచ్చారు. అతను ఆధీకృత అధికారి కాదు. సస్పెండ్ చేశాము. ఎక్కడ కూడా న్యాయమైన, ఖచ్చితమైన అనుమతులు ఉన్న చోట మేము ఎవరి ఆస్తులను ముట్టుకోలేదు.” అని రామ్‌రెడ్డి గారికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

## వైద్య విద్యను ప్రైవేటీకరణ చేస్తారా?

### - ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి

**విజయవాడ -సూర్య వాస్తవం**



రాష్ట్రంలో కొత్త వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేసి, వైద్య విద్యను ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టాలని చూస్తున్నారా ? ఇప్పటికే అందని ద్రాక్షలా మారిన వైద్య విద్యను పేద విద్యార్థులకు మరింత దూరం చేసే ప్రణాళికలు ఏమైనా ఉన్నాయా..గుజరాత్ పీపీపీ

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలో ని మరిన్ని వార్తల కోసం సంప్రదించం డి

## ప్రతి ఒక్కరూ చదవాల్సిన పుస్తకం

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్-సూర్య వాస్తవం**

రచయిత మౌలానా రెహమాన్ రాసిన 'ప్రొఫెట్ ఫర్ ద వరల్డ్' పుస్తకం ప్రతీ ఒక్కరూ చదవాల్సిన పుస్తకం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ లోని అరాంఘర్‌లో జరిగిన 'ప్రొఫెట్ ఫర్ ద వరల్డ్' పుస్తకావిష్కరణ సభలో సిఎం రేవంత్ మాట్లాడుతూ మంచి ప్రభుత్వాన్ని నడపాలంటే మంచి ప్రతిపక్షం కూడా ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా రెండోసారి అవకాశం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది అందరూ చదవాల్సిన పుస్తకమని, ఒక మంచి పుస్తకాన్ని ఆవిష్కరించే అవకాశం తనకు లభించిందని అన్నారు. గీత, బైబిల్, ఖురాన్ సారాంశం ప్రపంచ శాంతి మాత్రమేనని తెలిపారు. కలిసికట్టుగా దేశాన్ని అభివృద్ధి చేసుకోవాలని అన్ని మత గ్రంథాలు చెబుతున్నాయన్నారు. ఆలిండియా ముస్లిం



పర్సనల్ లా బోర్డు అధ్యక్షుడు మన ప్రాంతానికి చెందిన వారు కావడం గర్వకారణమన్నారు. గతంలో హైదరాబాద్‌లో ఒక వైపు ఒవైసీ, మరో వైపు తాను ఎంపీగా ఉన్నామన్నారు. అసదుద్దీన్ ఒవైసీ కొన్ని సార్లు కాంగ్రెస్‌పై కూడా విమర్శలు చేసేవారని అన్నారు.

- మిగతా 12లో..

## పిల్లలతో మాతృభాషలోనే మాట్లాడండి

### - కేంద్ర హోంమంత్రి అమిత్ షా



**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం**

పిల్లలతో వారి మాతృభాషలోనే మాట్లాడాల్సిందిగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా తల్లిదండ్రులను, సంరక్షకులను కోరారు. 'ఇతర భాషల ద్వారా పురోగమనం' అనే వెల్లువలో పడి కొట్టుకుపోవదద్దని సూచించారు. భారతీయ భాషలదే భవిష్యత్ అంతా అని

- మిగతా 2లో..

## నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోయాం

(మొదటిపేజీ తరువాయి)

కెఎస్ రామవరం గ్రామంలోని ఇటీవల అనారోగ్యంతో మరణించిన చింతలపూడి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మేడవరపు అశోక్ శ్రీనివాస్ ఇంటికి ఆదివారం ఆమె వెళ్లారు. ఆయన చిత్ర పటానికి విజయమ్మ నివాళులర్పించారు. ఆనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అశోక్ శ్రీనివాస్ సేవలను కొనియాడారు. కుటుంబ సభ్యులు, కార్యకర్తలు ఈ దుఃఖ సమయంలో ధైర్యంగా ఉండాలని, తాము అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పాల్గన్నారు. ఉండి నియోజకవర్గం ఎమ్మెల్యే కె రఘురామకృష్ణంరాజు అశోక్ శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు.

## వైద్య విద్యను ప్రైవేటీకరణ చేస్తారా?

(మొదటిపేజీ తరువాయి)

విధానంపై ఎందుకు అధ్యాయనం చేయాలని అనుకున్నారు. జరుగుతున్న ప్రచారంపై ముఖ్య మంత్రి చంద్రబాబు వెంటనే నోరు విప్పాలి. ప్రైవేటీకరణపై సమాధానం చెప్పాలి. కూటమి సర్కార్ లో భాగస్వామ్య పక్షంగా ఉండి, ఈ ఏడాది 5 కొత్త కాలేజీలైన పులివెందుల, ఆదోని, మార్కాపురం, మదనపల్లి, పాడేరుల్లో వసతులను కల్పించలేమని, నిర్వహించడం సాధ్యపడదని, అదనపు సీట్లు కూడా అవసరం లేదని.. మెడికల్ బోర్డుకి లేఖ రాయడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. ప్రభుత్వ రంగంలో అదనపు సీట్లు వస్తుంటే ఏ రాష్ట్రమైనా వద్దనుకుంటుందా ? ఇది కూటమి సర్కారుకు సిగ్గుచేటు. కొత్తగా 750 సీట్లు సమకూరక పోవడం మీ నిర్లక్ష్యం ఫలితమే. లక్షలు పోసి లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకున్న పిల్లల భవిష్యత్ ను అగమ్య గోచరంగా మారిందని తెలిపారు.

## రెండు రోజుల్లో సీఎం పదవికి రాజీనామా చేస్తా

(మొదటిపేజీ తరువాయి)

కూడా ఎన్నికలు నిర్వహించాలన్నారు. తాను అగ్ని పరీక్షకు సిద్ధంగా ఉన్నాని.. నా భవిష్యత్తును ఓటర్లే నిర్ణయిస్తారన్నారు. నేను నిజాయితీగా ఉన్నానని భావిస్తేనే నాకు ఓట్లు వేయాలని కేజ్రీవాల్ కోరారు. కాగా.. ఢిల్లీ లిక్కర్ పాలసీ కుంభకోణంలో అరెస్టైన ఆరు నెలల తర్వాత కేజ్రీవాల్‌కు శుక్రవారం సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. తీహార్ జైలు నుంచి విడుదలైన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్.. నిన్న ( శనివారం ) భార్య సునీతా కేజ్రీవాల్, ఆప్ నేతలు మనీష్ సిసోడియా, సంజయ్ సింగ్‌లతో కలిసి న్యూఢిల్లీలోని హనుమాన్ ఆలయాన్ని కేజ్రీవాల్ సందర్శించారు. ఈ సందర్భంగా అరవింద్ కేజ్రీవాల్ హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ప్రతి ఒక్కరూ చదవాల్సిన పుస్తకం

(మొదటిపేజీ తరువాయి)

మంచి ప్రభుత్వాన్ని నడపాలంటే మంచి ప్రతిపక్షం కూడా ఉండాలని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పార్లమెంట్ లో పేదల తరపున మాట్లాడే నేతలు తగ్గిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్ లో పేదల కోసం మాట్లాడే వారిలో అసదుద్దీన్ ఒవైసీ ఒకరని చెప్పారు. ఎన్నికలు ముగిసే వరకే రాజకీయాలని, ఆ తరువాత నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల కోసం అంతా కలిసి పనిచేయాలన్నారు. మజ్లిస్ పార్టీ నుంచి వచ్చే సలహాలు, సూచనలను స్వీకరిస్తున్నామని అన్నారు. అనేక ఏళ్ల నుంచి మూసీ నది మురికి కూపంలా మారిందని, మూసీ ప్రక్షాళన కోసం మజ్లిస్ సహకారం తీసుకుంటున్నామని రేవంత్ చెప్పారు. పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లను ఇవ్వనున్నామని ప్రకటించారు. దేశాన్ని రక్షించుకునే బాధ్యత మనందరిదని అన్నారు. ఒక మంచి మార్గంలో మనమంతా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. కలిసిమెలిసి ప్రభుత్వాన్ని ముందుకు తీసుకుపోదామన్నారు. చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి, చంద్రశేఖర్ రావు ప్రభుత్వాలను రెండు సార్లు గెలిపించారని.. కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా రెండోసారి అవకాశం వస్తుందని నమ్ముతున్నానన్నారు. ఈ పదేళ్ల పాటు పేదల సంక్షేమం కోసం పనిచేస్తామని ముఖ్యమంత్రి అన్నారు.

## పిల్లలతో మాతృభాషలోనే మాట్లాడండి

(మొదటిపేజీ తరువాయి)

ఆయన నొక్కి చెప్పారు. ఇక వలసవాద సంకెళ్ళతో దేశాన్ని బంధించలేమన్నారు. హెూం శాఖకు సంబంధించిన ఫైళ్ళన్నీ హిందీలోనే వుండేలా తాను చూస్తానని చెప్పారు. "నాలాంటి వారికి కూడా ఇలా అన్ని ఫైళ్లు హిందీలోనే రావడానికి మూడేళ్ళు పట్టింది. నా శాఖలైన హెూం, సహకార శాఖలకు సంబంధించి ఏ ఫైలు కూడా ఇంగ్లీషులో వుండదు. అన్నీ హిందీలోనే."అని షా చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఇదే విషయం చెప్పాలనుకుంటున్నానని అన్నారు. హిందీని అధికార భాషగా ప్రకటించి 75ఏళ్లయిన సందర్భంగా అఖిల భారతీయ రాజ్‌భాషా సమ్మేళన్‌లో ఆయన మాట్లాడారు. ఇతర భారతీయ భాషలతో హిందీకి పోటీనే లేదన్నారు. భారతీయ భాషల సెక్షన్ (బిబిఎ)ను షా ప్రారంభించారు. హిందీలో వ్యాసం లేదా ప్రసంగం లేదా లేఖ వస్తే వెంటనే బిబిఎ దాన్ని దేశ భాషల్లోకి అనువదిస్తుందని చెప్పారు. అలాగే ఇతర భాషల్లో వచ్చిన వాటిని హిందీలోకి కూడా అనువదించాలన్నారు. యుపి, ఎంపి, ఉత్తరాఖండ్, రాజస్థాన్‌లు మొత్తంగా వైద్యవిద్య సిలబస్‌ను హిందీలో అందుబాటులోకి వచ్చేలా చేశాయన్నారు. ఇక రాబోయే రోజుల్లో పరిశోధనా భాష కూడా కచ్చితంగా హిందీలో వుంటుందని తెలిపారు.

# నేడు 10 వందేభారత్ రైళ్లు ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

స్టేషన్‌లో జరిగే కార్యక్ర మంలో పాల్గొంటారు. సోమవారం వివిధ అభివఅద్ధి కార్యక్రమాలతోపాటు అహ్మదాబాద్- గాంధీనగర్ మెట్రో రెండోదశ పనులకు శంకుస్థాపన చేస్తారు. ఇందులో భాగంగానే వందే మెట్రో సర్వీసులనూ ప్రారంభిం చనున్నారు. పూర్తి ఎయిర్ కండీషన్ రైలు

తొలి వందే మెట్రో సర్వీసు గుజరాత్‌లోని అహ్మదాబాద్-భుజ్ నగరాల మధ్య సెప్టెంబర్ 16వ తేదీన ప్రారంభం కానుంది. ఈ వందే మెట్రో పూర్తిగా అన్‌రిజర్వ్‌డ్ ఎయిర్ కండీషన్ రైలు. మొత్తం 12 కోచ్‌లు ఉండే ఈ రైలులో 1150 మంది కూర్చుని, 2058 మంది నిల్చుని ప్రయాణం చేయొచ్చని పశ్చిమ రైల్వే పీఆర్‌ఓ ప్రదీప్ శర్మ వెల్లడించారు. అహ్మదాబాద్- భుజ్ మధ్య నడిచే ఈ రైలు 9 స్టేషన్లలో ఆగుతుందని తెలిపారు. 360 కిలోమీటర్ల దూరాన్ని 5. 45 గంటల్లోనే చేరుకుంటుందని ఆయన చెప్పారు. గరిష్ఠంగా గంటకు 110 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుందని పేర్కొన్నారు.

### కనీస టికెట్ ధర రూ.30

రోజూ ఉదయం భుజ్‌లో 5.05 గంటలకు ప్రారంభమై.. ఉదయం 10.50 గంటలకు అహ్మదాబాద్ జంక్షన్‌కు చేరుకుంటుందని శర్మ తెలిపారు. తిరుగు ప్రయాణంలో సాయంత్రం 5.30 గంటలకు బయలుదేరి.. భుజ్‌కు రాత్రి 11.10 గంటలకు చేరుకోనుంది. రెయిన్ రెసిస్టెంట్ ఇంటీరియర్, ఫైర్ డిటెక్షన్, సీసీటీవీ కెమెరాలు, కుదుపులు లేని డిజైన్ వంటి అత్యాధునిక సౌకర్యాలు ఇందులో ఉన్నాయి. ఈ రైలుకు కొన్ని నిమిషాల ముందే ప్రయాణికులు టికెట్ కొనుగోలు చేసుకోవచ్చు. వందే భారత్ తరహాలోనే పూర్తి ఏసీ కోచ్‌లు, కవచ్ వంటి భద్రతా సౌకర్యాలతో దీన్ని రూపొందించినట్లు రైల్వే వెల్లడించింది. కనీస టికెట్ ధర రూ.30గా నిర్ణయించారు. అలాగే, వీక్లీ, బై-వీక్లీ సీజన్ టిక్కెట్లు.. నెలవారీ పాస్‌లు కూడా ఉంటాయి.

# హిమాచల్‌లో మత చిచ్చు

◆పట్టణ ప్రణాళిక ముసుగులో బిజెపి, సంఘ్ పరివార్ కుట్రలు

◆మసీదులను లక్ష్యంగా చేసుకొని ఘర్షణలు రాజేస్తున్న వైనం



**సిమ్లా-సూర్య వాస్తవం:** ప్రశాంతంగా ఉండే హిమాలయ రాష్ట్రం హిమాచల్‌ప్రదేశ్‌లో బిజెపి మత చిచ్చు రేపుతున్నది. ఇందుకు సిమ్లాలోని సంజౌలీ మసీదు అక్రమ కట్టడమంటూ ఇతర హిందూత్వ సంస్థలతో ఆందోళనలు చేస్తున్నది. ఇందుకు రాష్ట్రంలో ఒక విధానమంటూ లేని పట్టణ ప్రణాళికను కాషాయపార్టీ ఆయుధంగా వాడుకుంటున్నది. మసీదు విషయంలో మత చిచ్చు రేపి రాజకీయ ప్రయోజనాలను పొందాలనే దురుద్దేశం బిజెపి చర్యల్లో కనిపిస్తున్నదని అక్కడి రాజకీయ పరిశీలకులు, విశ్లేషకులు అంటున్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది. డిసెంబర్ 2022 నుంచి హిమాచల్‌ప్రదేశ్‌ను పాలిస్తున్నది. అంతకముందు, ఇక్కడ బిజెపి అధికారంలో ఉన్నది. 2017 నుంచి 2022 వరకు కాషాయపార్టీ రాష్ట్రాన్ని పరిపాలించింది. మసీదుకు సంబంధించిన అక్రమ నిర్మాణ భాగాలకు పట్టణ ప్రణాళికను కారణంగా బిజెపి, దాని అనుబంధ హిందూత్వ సంస్థలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. అయితే, రాష్ట్రంలో గత ఐదేండ్లు అధికారంలో ఉన్న బిజెపి ఒక నిర్దిష్టమైన ప్రణాళికను ఎందుకు తీసుకురాలేపోయిందని కొందరు విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా, మసీదు విషయంలో హిందూత్వ రంగును పులిమి రాజకీయంగా లబ్ది పొందాలన్న తపన బిజెపిలో ఎక్కువగా కనిపిస్తున్నదని వారు అంటున్నారు. ఇందులో భాగంగానే ద్వేషపూరిత రాజకీయాలకు ఆ పార్టీ తెరలేపిందని చెప్తున్నారు.

ప్రశాంతంగా ఉండే రాష్ట్ర రాజధాని సిమ్లాలో రాజకీయ ముఖచిత్రానికి కొత్త రంగులు అద్దాలని బిజెపి భావిస్తున్నది. చల్లటి వాతావరణాన్ని కలిగి ఉండే ఈ పట్టణాన్ని, కొత్త రాజకీయ సమీకరణాలతో వేడిని పుట్టించాలని కాషాయపార్టీ ప్రయత్నిస్తున్నదని విశ్లేషకులు అంటున్నారు. 1971లో పంజాబ్ నుంచి ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిన తర్వాత నుంచి ఇప్పటి వరకూ రాష్ట్రంలో ఒక సరైన పట్టణ ప్రణాళిక లేదనీ, పలు సందర్భాలలో కొన్ని చట్టాలు తీసుకొచ్చినా అవేవీ సమర్థవంతంగా పని చేయలేదని చెప్తున్నారు. ఈ కారణంగా రాష్ట్రవ్యాప్తంగా అక్రమ నిర్మాణాలు పెరిగిపోయాయనీ, ఇందులో సిమ్లాలోనే అధికంగా ఉన్నాయని విశ్లేషకులు అంటున్నారు.

సిమ్లా డెవలప్‌మెంట్ ప్లాన్‌కు తుది రూపం ఇవ్వటంలో పలు ప్రభుత్వాలు విఫలమయ్యాయి. అక్రమ నిర్మాణాల విషయంలో చూసి చూడనట్టుగా వ్యవహరించాయి. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసంమే పలు ప్రభుత్వాలు సిమ్లా ప్రయోజనాలను తాకట్టు పెట్టాయని విశ్లేషకులు అంటున్నారు. సిమ్లా అనేది ఒక మునిసిపల్ కార్పొరేషన్. నిధులు, వనరులు అధికంగా వచ్చే సిమ్లాకు ప్రభుత్వాలు సరైనా న్యాయాన్ని మాత్రం చేయలేకపోయాయని చెప్తున్నారు.

సిమ్లా ప్లానింగ్ ఏరియాలో కొత్త నిర్మాణాలు, కట్టడాల ఎత్తులను నిసేధిస్తూ 2017లో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జిటి) ఆదేశాలను జారీ చేసింది. 2022 వరకు రాష్ట్రంలో ఉన్న బిజెపి మాత్రం వీటిని అమలు చేయలేదు. రాష్ట్రంలో అనధికార, అక్రమ కట్టడాలు పెరిగిపోయాయి. కొన్ని నివేదికల సమాచారం ప్రకారం రాష్ట్రంలో 25వేల అక్రమ నిర్మాణాలు ఉన్నాయి. ఇందులో సగం వరకు ఒక్క సిమ్లాలోనే ఉండటం గమనార్హం.

# గొర్రెల కాపరులను ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుంది

- మంత్రి కొలుసు పార్థసారథి

**ముసునూరు-సూర్య వాస్తవం:** గొర్రెల కాపరులను ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని ఆంధ్ర రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి, సమాచార సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఆదివారం ఏలూరు జిల్లా నూజివీడు డివిజన్ ముసునూరు మండలంలోని చింతలవల్లి శివారు గోగులంపాడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధశాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో గొర్రెలకు, మేకలకు నట్టలమందు పంపిణీతోపాటు పలు రకాల జీవాలు ఆరోగ్యకరంగా ఉండే విధంగా మందులను రైతులకు మంత్రి చేతుల మీదగా అందజేశారు. అదేవిధంగా కొన్ని జీవాలను పరిశీలించి వాటి అనారోగ్య కారణాలను రైతులకు తెలియజేస్తూ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ గద్దె రఘుబాబు, ముసునూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దేవినేని దలరామ్, కొల్లి గంగారం, ధర్మరాజు, గోగులంపాడు టిడిపి పార్టీ




అధ్యక్షులు వేణు, పాలడుగు చిన్ని , రాపర్ల బాకృష్ణ , రాపర్ల ప్రతాప్, మెదరమెట్ల సురేంద్ర ,కందుల పిచ్చయ్య, జిల్లాస్థాయి పశుసంవర్ధక శాఖ వైద్యులు, మండల స్థాయి పశుసంవర్ధక శాఖ వైద్యులు పాల్గొన్నారు.

# రెచ్చిపోయిన కామాంధులు

### మంగళగిరిలో ఇద్దరు బాలికలపై అత్యాచారయత్నం

### నిందితులపై పోక్సో కేసు నమోదు

**మంగళగిరి-సూర్య వాస్తవం:** గుంటూరు జిల్లా మంగళగిరి పట్టణంలో కామాంధులు రెచ్చిపోయారు. 24 గంటల వ్యవధిలో రత్నాల చెరువు, బాలాజీనగర్‌లో ఇద్దరు బాలికలపై అత్యాచారయత్నాలు జరిగాయి. శుక్రవారం జరిగిన సంఘటనలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి. శనివారం రాత్రి నిందితులను పోలీసులు అరెస్టు చేసి పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ మేరకు వివరాలను పోలీసులు మీడియాకు ఆదివారం వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళగిరి నగర పరిధిలోని రత్నాల చెరువుకుచెందిన 7వ తరగతి చదువుతున్న మైనర్‌పై అదే ప్రాంతానికి చెందిన 50 ఏళ్ల గుంటూరు వెంకటేశ్వరరావు అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. శుక్రవారం ఉదయం బాలిక తల్లిదండ్రులు పనికి వెళ్లగా ఇంట్లో ఒంటరిగా నిద్రపోతున్న ఆమెతో అసభ్యంగా ప్రవర్తించాడు. ఇంతలో నిద్రలేచిన బాలిక బిగ్గరగా అరుస్తూ బయటకు పరిగెత్తి పక్కింటి వారికి విషయం చెప్పింది. సమాచారం అందుకును బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంకటేశ్వరరావుపై పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. అదే విధంగా మంగళగిరి నగర పరిధిలోని బాలాజీనగర్‌లో ఏడేళ్ళ బాలికపై అదే ప్రాంతానికి చెందిన వడ్రంగి పని చేసుకునే 60 ఏళ్ల చింతక్రింది వెంకటేశ్వరరావు అత్యాచారానికి యత్నించాడు. ఈలోపు బాలిక తల్లిదండ్రులు రావడంతో అక్కడ నుంచి పరారయ్యాడు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపారు.

# విష ప్రచారాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు

- మంత్రి నారాయణ
- విజయవాడలో వరద ప్రాంతాల్లో పర్యటన




**అమరావతి-సూర్య వాస్తవం:**

విజయవాడలో వరద ప్రాంతాల్లో మంత్రి నారాయణ పర్యటించారు. కండ్రిక ప్రాంతాల్లో ఇళ్ల క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వరద ప్రాంతాల్లో పరిస్థితి మెరుగుపడిందన్నారు. ఇళ్లను క్లీనింగ్ చేయడం కోసం ప్రభుత్వం ఫైర్ ఇంజన్లు ఏర్పాటు చేసిందని తెలిపారు. నిన్న కొందరు మళ్ళి వరద అంటూ విష ప్రచారం చేశారు.. వైసీపీ కుట్రగా భావిస్తున్నామని ఆయన తెలిపారు. విష ప్రచారంపై డీజీపీకి ఫిర్యాదు చేశామని.. ఎవరు విష ప్రచారంకి పాల్పడ్డారో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విష ప్రచారాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నారాయణ చెప్పుకొచ్చారు.

# మహారాష్ట్రలో బీజేపీకి షాక్

- కాంగ్రెస్ గూటికి తిరిగొచ్చిన విదర్భ సీనియర్ నేత..
- మహారాష్ట్రలో బీజేపీకి ఊహించని షాక్ తగిలింది..



**అమరావతి-సూర్య వాస్తవం:**

విదర్భ సీనియర్ నేత గోపాల్‌దాస్ అగర్వాల్ కాంగ్రెస్ గూటికి తిరిగి వచ్చారు. ఇటీవల బీజేపీకి రాజీనామా చేసిన ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. గతంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడైన గోపాల్‌దాస్ వరుసగా మూడు సార్లు 2004, 2009, 2014లో గోండియా ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే 2019 అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీజేపీలో ఆయన చేరారు. ఆ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి వినోద్ ఎస్ అగర్వాల్ చేతిలో ఓడిపోయారు.

# గ్రామీణ వేతనాల్లో స్తబ్ధత నిజమే

❖ జీతభత్యం లేని కుటుంబ కార్మికులపై కుదరని ఏకాభిప్రాయం

❖ అంగీకరించిన ఆర్థిక వేత్తలు




**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం:** దేశంలో ఉద్యోగ కల్పన పరిస్థితి మెరుగుపడుతోందని, అయితే కుటుంబంలో జీతం భత్యం లేకుండా పనిచేసే వారి (అన్‌పెయిడ్ ఫ్యామిలీ లేబర్ యూఎఫ్‌ఎల్) సమస్యలను పట్టించుకోకపోతే పరిస్థితి మళ్లీ మొదటికి వస్తుందని ప్రముఖ ఆర్థికవేత్త, బాత్ యూనివర్సిటీ విజిటింగ్ ప్రొఫెసర్ సంతోష్ మెరోత్రా అభిప్రాయపడ్డారు. యూఎఫ్‌ఎల్ సమస్యను పరిగణనలోకి తీసుకోకపోతే దేశంలో ఉద్యోగ కల్పన వెనకపట్టు పడుతుందని ఆయన తెలిపారు. సెంటర్ ఫర్ సోషల్ ఎకనమిక్ ప్రోగ్రెస్ (సీఎస్‌ఈపీ) ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన ప్రసంగిస్తూ ప్రభుత్వం, ఆర్‌బీఐ అందించిన ఉద్యోగ సమాచారం లోపభూయిష్టంగా ఉన్నదని, దానిని మదింపు చేయాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు. ఆర్‌బీఐ సమాచారాన్ని మెరోత్రా పరిశీలించారు. 2022–23 నివేదికలోని వృద్ధి గణాంకాలను ఆయన సవాలు చేశారు. 'గత మూడు నాలుగు సంవత్సరాలలో ఎనిమిది కోట్ల మందికి ఉపాధి లభించిందని ఆర్‌బీఐ చెబుతోంది. ఆ సమాచారం ప్రశ్నార్థకంగా ఉంది. తూర్పు ఆసియా, దక్షిణాసియాలో గత కొన్ని సంవత్సరాలుగా ఉపాధి కల్పన స్తబ్దుగా ఉన్నదని అంతర్జాతీయ కార్మిక సంస్థ చెబుతుంటే భారత్‌లో ఎలా పెరుగుతుంది?' అని ప్రశ్నించారు. గత మూడు సంవత్సరాల కాలంలో ఉపాధి రూ. 54 కోట్ల నుంచి రూ.57 కోట్లకు మాత్రమే పెరిగిందని పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పీఎల్‌ఎఫ్‌ఎస్) చెప్పిందని ఆయన గుర్తు చేశారు. ఉపాధి కల్పనలో వ్యవస్థాగత మార్పులను ఆర్‌బీఐ పట్టించుకోలేదని తెలిపారు. మహిళలు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వారు వ్యవసాయ పనులు చేసుకుంటున్నారని, స్వయం ఉపాధిని పొందుతున్నారని ఆర్‌బీఐ నివేదిక చెప్పిందని అంటూ మహిళల భాగస్వామ్యం పెరగడం సానుకూల సంకేతమన్న ప్రభుత్వ వాదనను ఆయన సవాలు చేశారు. 2004 నుంచి మహిళలు వ్యవసాయ రంగాన్ని విడిచిపెడుతున్నారని చెప్పారు.

కుటుంబంలో జీతభత్యం లేకుండా పనిచేస్తున్న మహిళల సంఖ్య 2018–19లో 5.5 కోట్లు ఉండగా 2022–23 నాటికి 9.5 కోట్లకు పెరిగిందని, యూపీఏ హయాంతో పోలిస్తే ఎన్డీఏ పాలనలోనే తొలిసారి ఉపాధి కల్పన పడిపోయిందని మెరోత్రా చెప్పారు. అయితే ప్రధాని ఆర్థిక సలహా మండలి మాజీ సభ్యుడు సుర్జిత్ భల్లా ఈ అభిప్రాయంతో విభేదించారు. యూఎఫ్‌ఎల్ పెరుగుతోందని అంటూనే మొత్తం కార్మికులలో దాని శాతం తగ్గుతోందని ఆయన చెప్పారు. అందుకు ఆయన పీఎల్‌ఎఫ్‌ఎస్ సమాచారాన్ని ఉటంకించారు. భారత్‌కు వ్యవసాయేతర ఉద్యోగాల అవసరం అధికంగా ఉన్నదని మెరోత్రా చెప్పగా రంగంతో నిమిత్తం లేకుండా ఉపాధి కల్పన పెరగాలని భల్లా సూచించారు. కార్మికుల కొరత కారణంగానే దేశంలో ఉపాధి కల్పన తగ్గుతోందని ఆయన చెప్పారు.

ఈ ఇరువురు ఆర్థికవేత్తలు ఒక విషయంలో మాత్రం ఏకాభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన కార్మికుల వాస్తవ వేతనాలు ఎదుగుబొదుగూ లేకుండా స్తబ్ధుగా ఉన్నాయని వారు తెలిపారు. నెలవారీ జీతాలు తీసుకునే గ్రామీణ ఉద్యోగుల వాస్తవ వేతనాలు 2018 నుంచి అలాగే ఉన్నాయని మరోత్రా చెప్పారు. ఈ అభిప్రాయంతో భల్లా ఏకీభవించారు. అయితే ఇది కేవలం భారత్‌కు మాత్రమే పరిమితం కాదని ఆయన చెప్పారు. వాస్తవ వేతనాలలో పెరుగుదల లేకపోయినా తగ్గకపోవడాన్ని ఊరటగా భల్లా చెప్పుకొచ్చారు.

# వరద బాధితుల కోసం దివీస్ రూ.5 కోట భారీ విరాళం

**అమరావతి-సూర్య వాస్తవం:** కృష్ణా నదికి కనీవినీ ఎరుగని రీతిలో సంభవించిన వరదల కారణంగా దెబ్బతిన్న బాధితులను ఆదుకునేందుకు దివీస్ సంస్థ భారీ విరాళంతో ముందుకు వచ్చింది. దివీస్ సీఈవోదివి కిరణ్ ఆదివారం హైదరాబాద్‌లో మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఐదు కోట్ల రూపాయల చెక్కును అందజేశారు. ఈనెల 1 నుంచి 8వ వరకు వరద బాధితులకు ఆహారాన్ని అందజేసేందుకు గాను అక్షయపాత్ర ఫౌండేషన్‌కు మరో రూ. 4.8 కోట్లను దివీస్ సంస్థ అందజేసింది. మొత్తంగా రాష్ట్రంలో వరద బాధితుల కోసం 9.8 కోట్ల రూపాయల విరాళాన్ని అందించిన దివీస్ సంస్థను మంత్రి నారా లోకేష్ అభినందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుతో వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు వస్తున్న దాతలకు లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.



# భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు



**తిరుపతి-సూర్య వాస్తవం:** తిరుపతి భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదులో భాగంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వరప్రసాద్ ఆధ్వర్యంలో ఇందిరానగర్ బూతు నెంబర్ 8 నందు కోస్తాంధ్ర జోనల్ ఇంచార్జ్ వల్లూరి జయప్రకాష్ నారాయణ, తిరుపతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప, అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాస్, సీనియర్ నాయకులు నవీన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొని బూత్‌లోని మహిళలు వార్డు సభ్యులతో బిజెపి సభ్యత్వ నమోదు చేయించారు.

# స్పా ముసుగులో వ్యభిచారం

- ముగ్గురు అరెస్టు



**తిరుపతి-సూర్య వాస్తవం:** తిరుపతి నగరంలోని పలు స్పా సెంటర్లపై పోలీసులు శనివారం రాత్రి మెరుపు దాడులు చేసి ముగ్గురు విటులను అరెస్టు చేశారు. ఈస్ట్ పోలీసు స్టేషన్ లో డీఎస్పీ వెంకటనారాయణ ఆ వివరాలను మీడియాకు వెల్లడించారు. తిరుపతి నగరం డీబీఆర్ ఆసుపత్రి ఎదురుగా సీ7 స్పాలో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు ఈస్ట్ పోలీసులకు సమాచారం అందింది. ముగ్గురు వ్యక్తులు, ముగ్గురు అమ్మాయిలతో వేర్వేరు గదుల్లో ఉండగా పట్టుకున్నారు.

## ఘనంగా బొజ్జగణపయ్య నిమజ్జనం



**ప్రొద్దుటూరు-సూర్యవాస్తవం:** గణపతి బప్పా మోరియా... అంటూ పట్టణంలోని పలు ప్రాంతాలలో కొలవుదీరిన బొజ్జ గణపయ్యలను కొందరు ఉత్సవ కమిటీల వారు స్వామిని తొమ్మిది రోజుల పాటు పూజించి ఆదివారం నిమజ్జనానికి తరలించారు. ఉదయం విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించి భక్తిశ్రద్ధలతో పూజించారు. మధ్యాహ్నం కొందరు కమిటీల వారు భక్తులకు అన్నదాన కార్యక్రమం చేశారు. బొజ్జ గణపయ్య విగ్రహాలను ట్రాక్టర్లలోకి ఎక్కించి డప్పు వాయిద్యాలు, బాణసంచా పేలుళ్ల మధ్య రంగులు చల్లుకుంటూ పురవీధులలో గ్రామోత్సవం నిర్వహించారు. ఉట్టికొట్టు కార్యక్రమం, డప్పువాయిద్యాలకు నృత్యం చేస్తూ ఆనందంగా గడిపారు. దారి వెంబడి భక్తులు కాయా కర్పూరాలను నైవేధ్యంగా సమర్పించి మంగళహారతులు ఇచ్చారు. పెన్నానదీ, చాపాడు సమీపంలోని కాలువ, కామనూరు వద్ద ఉన్న కుందూనదిలో విగ్రహాలను ఇక సెలవంటూ వినాయకుని విగ్రహాలను నిమజ్జనం చేశారు. కాగా నిమజ్జనం నిర్వహించే ప్రాంతాలలో పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు.

## విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకోవాలి



**ప్రొద్దుటూరు-సూర్యవాస్తవం:** విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకోవాలని విశాఖపట్నానికి చెందిన గేట్ ప్రో సంస్థ వ్యవస్థాపకుడు విఎస్సార్ సురేశ్ తెలిపారు. ఆదివారం స్థానిక వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం 57వ ఇంజనీరింగ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమునికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆయన జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మోక్షగుండం విశ్వేశ్వరయ్య కీర్తి ప్రతిష్టల గురించి విద్యార్థిని విద్యా ర్థులకు వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ జయరామరెడ్డి విశ్వేశ్వరయ్య గొప్పతనాన్ని గురించి భావిత రాలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మెటలార్జీ విభాగాధిపతి ప్రొఫెసర్ హరినాధరెడ్డి, ఎలక్ట్రికల్ విభాగదిపతి విభాగాధిపతి ప్రొఫెసర్ నాగేశ్వర రెడ్డి, సివిల్ విభాగాధిపతి ప్రొఫెసర్ సౌజన్య, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కంభం పామిలేటికి భూషణ్ అవార్డు



**ప్రొద్దుటూరు-సూర్యవాస్తవం:** బళ్ళారి కల్చరల్ ఆక్టివిటీస్ అసోసియేషన్ వారు 52వ వార్షికోత్సవ సందర్భంగా ఆదివారం గత 42 సంవత్సరాలుగా జానపద రంగంలో నాటక రంగంలో ప్రొద్దుటూరు వాసి కంభం పామిలేటి చేస్తున్న కృషిని గుర్తించి సంస్థ వారు కళా భూషణ్ అవార్డును బహుకరించారు. సంస్థ అధ్యక్షులు సీలా బ్రహ్మయ్య బళ్లారి గురుపీఠం అధిపతులు గురువుగారైన కళ్యాణ స్వామి వారు ఈ "కళా భూషణ్" అవార్డును వారి చేతులు మీదుగా బహుకరించారు.

## దహన సంస్కారాలకు ఆర్థిక సాయం



**చెన్నూరు- సూర్యవాస్తవం :** కడప జిల్లా చెన్నూరు మండలంలోని రామనపల్లి , హరిజనవడకు చెందిన పెనగలూరు పెద్ద పుల్లయ్య (46) అనారోగ్యానికి గురియై ఆదివారం మృతి చెందడం జరిగింది, ఈ విషయాన్ని స్థానికులు అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షులు తంగెళ్ల గురయ్య దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి మృతుడు పెద్ద పుల్లయ్యకు పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ మృతుని దహన సంస్కారాలకు రూ.2వేలను అందజేశారు. అదేవిధంగా మృతిని మృతుని కుటుంబానికి ఎల్లవేళలా అండదండగా అందుబాటులో ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవ సమితి సభ్యులు బ్రహ్మయ్య, పెంచలయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జనరిక్ మెడిసిన్ వాడుదాం..

**ప్రొద్దుటూరు-సూర్యవాస్తవం:** జనరిక్ మెడిసిన్ దీని గురించి చాలా మందికి అవగాహన తక్కువ వుంటుంది. కానీ ఈ మెడిసిన్ ద్వారానే బ్రాండెడ్ మెడిసిన్ తయారు చేస్తారని ప్రజలకు తెలియదు. కావున జనరిక్ మెడిసిన్ గురించి అవగాహన పెంచుకోని, చవకగా లభించే ఈ మెడిసిన్ వాడుదాం.. జనరిక్ మెడిసిన్ మరియు ఫార్మా మెడిసిన్ మధ్య తేడా ఏమిటి, వాటిని ఎలా గుర్తించాలి.

జనరిక్ మెడిసిన్ అనేది డోస్, బలం, నాణ్యత మరియు ఉద్దేశించిన ఉపయోగంలో బ్రాండ్-నేమ్ ఉత్పత్తికి సమానమైన ఔషధం, కానీ బ్రాండ్ పేరును కలిగి ఉండదు. అవి సాధారణంగా బ్రాండ్-నేమ్ వెర్షన్ల కంటే చౌకగా ఉంటాయి. ఫార్మాస్యూటికల్ మెడిసిన్ అనేది ఔషధాల ఆవిష్కరణ, అభివృద్ధి మరియు మార్కెటింగ్‌కు సంబంధించిన వైద్య శాఖను సూచిస్తుంది. ప్రధాన తేడాలు:

**పేటెంట్ స్థితి**

1. ఫార్మా మెడిసిన్: ఒరిజినల్ తయారీదారు కంపెనీకి పేటెంట్ హక్కులు ఉంటాయి.
2. జనరిక్ మెడిసిన్: పేటెంట్ గడువు ముగిసిన తర్వాత ఇతర కంపెనీలు తయారు చేస్తాయి.

**ధర:**

ఫార్మా మెడిసిన్: సాధారణంగా ఖరీదైనవి... జనరిక్ మెడిసిన్ చౌకగా లభిస్తాయి.




**బ్రాండ్ పేరు:**

ఫార్మా మెడిసిన్: ప్రత్యేక బ్రాండ్ పేరుతో అమ్ముతారు.
జనరిక్ మెడిసిన్: సాధారణంగా జనరిక్ పేరుతో లభిస్తాయి.

**పరిశోధన, అభివృద్ధి:**

ఫార్మా మెడిసిన్: ఒరిజినల్ కంపెనీ చేసిన పరిశోధన ఫలితం.
జనరిక్ మెడిసిన్: ఇప్పటికే ఉన్న ఫార్ములాను అనుసరిస్తాయి.

**గుర్తించే విధానం:**

**పేరు:** ఫార్మా మెడిసిన్: ప్రత్యేక బ్రాండ్ పేరు (ఉదా: క్రోసిన్)
జనరిక్ మెడిసిన్: సాధారణ పేరు (ఉదా: పారాసెటమాల్)

**ప్యాకేజింగ్ :** ఫార్మా మెడిసిన్: ఆకర్షణీయమైన, బ్రాండెడ్ ప్యాకేజింగ్... జనరిక్ మెడిసిన్: సాధారణ ప్యాకేజింగ్

**తయారీదారు:**

ఫార్మా మెడిసిన్: ప్రసిద్ధ ఫార్మా కంపెనీలు.. జనరిక్ మెడిసిన్: చిన్న లేదా స్థానిక కంపెనీలు

**మందు పేరు:** ఫార్మా మెడిసిన్: బ్రాండ్ పేరు ప్రముఖంగా ఉంటుంది... జనరిక్ మెడిసిన్: జనరిక్ పేరు ప్రముఖంగా ఉంటుంది.

రెండు రకాల మందుల్లో ప్రభావం మరియు సురక్షితత్వం సమానంగా ఉంటాయి. ఏ మందు వాడాలో మీ వైద్యుడి సలహా తీసుకోవడం మంచిది.

ప్రొద్దుటూరులో జనరిక్ మెడిసిన్ కేంద్రాలు

ప్రొద్దుటూరు పట్టణంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జనరిక్ మెడిసిన్ కేంద్రం , గాంధీ రోడ్డు లో అన్న జనరిక్ మెడిసిన్ కేంద్రం, టిబి రోడ్డు లో వైఎస్ఆర్ జనరిక్ మెడిసిన్ కేంద్రం అందుబాటులో వున్నాయి. అన్ని రకాల మందులు డిస్కౌంట్ ధరలతో అందిస్తున్నారు.

# పులివెందులపై అంత కక్ష ఎందుకు?

**- దేవుడు వరమిచ్చినా పూజారి అడ్డుకున్నట్లుంది**
**- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**

**వేంపల్లె -సూర్యవాస్తవం:** చంద్ర బాబు ప్రభుత్వ అసమర్థత, చేతగానితనం, నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రం 2024- 25 విద్యా సంవత్సరంలో 700 ఎంబీబీఎస్ సీట్లను కోల్పోయిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి విరుచుకు పడ్డారు. ఆదివారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ మదనపల్లి, మార్కాపురం, ఆదోని, పులివెందుల, పాడేరు మెడికల్ కళాశాలలలో మౌలిక సదు పాయాలు కల్పించి వుంటే ఒక్కొక్క కళాశాలకు 150 ఎంబిబిఎస్ సీట్ల చొప్పున 750 సీట్లు వచ్చివుండేవన్నారు. చంద్రబాబు ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించనీ కారణంగా నేషనల్ మెడికల్



కమిషన్ ఒక్క పాడేరు మెడికల్ కళాశాలకు మాత్రం 50 సీట్లు కేటాయించింది. పాడేరు మెడికల్ కళాశాల కు 50 శాతం నిధులు కేంద్రం భరిస్తుంది కాబట్టి ఆ మేరకైనా 50 సీట్లు వచ్చాయి. పులివెందుల ప్రభుత్వ మెడికల్ కళాశాల విషయం లో చంద్రబాబు ప్రభుత్వం వైఖరి గర్హనీయమన్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి 50 సీట్లు కేటాయిస్తూ 2024ఆగష్టు 16 న మెడికల్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి అనుమతి పత్రం ఇచ్చిందనీ ఈ విద్యా సంవత్సరం లో ఈ మెడికల్ కళాశాల ను నిర్వహించలేమని చంద్రబాబు ప్రభుత్వం 2024 సెప్టెంబర్ 10 న నేషనల్ మెడికల్ కమిషన్ కి లేఖ వ్రాసిందనీ దీంతో 2024 సెప్టెంబర్ 11న ఎన్ఎంసి కు అనుమతి పత్రాన్ని ఉపసంహరించుకుందని దేవుడు వరమిస్తే పూజారి అడ్డుకున్నట్లుంది చంద్రబాబు ప్రభుత్వం నిర్వాకం. ఏ ప్రభుత్వం ఇలా చేయదు. సిగ్గు చేటు. ప్రభుత్వ అసమర్ధతకు ఇది పరాకాష్ట. పులివెందుల పై,కడప జిల్లా పై కక్ష కట్టడం శోచనీయమని వెంటనే ఎన్ఎంసికి ఇచ్చి 50 సీట్లతో ఈ విద్యా సంవత్సరం లోనే పులివెందుల ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రారంభించాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

# కూటమి ప్రభుత్వంలో మరొక నష్టం విద్యా విధానం

**- మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి**



**ప్రొద్దుటూరు- సూర్యవాస్తవం:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మరొక నష్టం విద్యా విధానం అని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం స్థానిక వైఎంఆర్ కాలనీలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మరొక నష్టం విద్యా విధానం అని, 100 ఏళ్లలో 37 మెడికల్ కాలేజీలు ఉంటే జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో 17 కాలేజీలకు శ్రీకారం చుట్టారని వివరించారు. ఎన్నికల్లో మాకు అన్యాయం జరిగినా ప్రజలకు మేలు జరగాలన్నదే తమ ఆలోచన అన్నారు. విద్యా విధానం కోసం పెద్దపేట వేసింది జగన్మోహన్ రెడ్డి మాత్రమే అన్నారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో రాష్ట్రంలోని విద్యా విధానానికి చీకటి రోజులు మొదల య్యాయని దుయ్యబట్టారు. చంద్రబాబుకు ప్రజలు వెలుగునిస్తే ప్రదలకు చంద్రబాబు చీకటిస్తున్నారని ఆరోపించారు. మెడికల్ కాలేజ్ గురించి మనకు అన్యాయం జరుగుతోంది అని వారం నుంచి పత్రికల్లో కథనాలు వస్తున్నాయని, రాష్ట్రంలో మొట్టమొదటి మెడికల్ కాలేజీ 1923లో ఆంధ్ర మెడికల్ కాలేజ్ విశాఖపట్నంలో వచ్చిందని, 100 ఏళ్లలో 37 మెడికల్ కాలేజీలు ఉంటే జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో 17 కాలేజీలకు శ్రీకారం చుట్టారని, నేషనల్ మెడికల్ కౌన్సిల్ కు మెడికల్ కాలేజీ వద్దని చంద్రబాబు లేక రాశారని, కాలేజీలు నిర్మించినా వాటి నిర్వహన చేసే పరిస్థితి లేకపోవడంతో మెడికల్ కాలేజీలలో 1800 సీట్లు కోల్పోతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, గుర్రం లావణ్య, గరిశపాటి లక్ష్మిదేవి, మన్నె సత్యం, అనిల్, నాయకులు ద్వార్శల బాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయకుని నిమజ్జనం

**- రెండు విగ్రహాల వద్ద లడ్డు వేలంపాట రూ.2 లక్షలు**

**లక్కిరెడ్డిపల్లి - సూర్యవాస్తవం:** వినాయక చవితిని పురస్కరించుకుని మండలంలో వాడ వాడలా వినాయకుని విగ్రహాలు ఏర్పాటు చేసి 9 రోజులు పాటు వినాయకుని ఘనంగా పూజలు నిర్వహించారు. ఆదివారం గద్దగుండ రాచపల్లి,లక్కిరెడ్డిపల్లి మూడు రోడ్ల కూడలి గంగనపల్లి,గుడ్లవారిపల్లి, రెడ్డువారిపల్లి, గల్లావాండ్లపల్లి గ్రామాల్లో వినాయకుడు నిమర్జనం నిర్వహించారు. గద్దగుండ్ల రాచపల్లి విగ్రహం వద్ద 35 కిలోల లడ్డు వేలం పాట 76000 కొందూరు చిన్న రెడ్డయ్య రాజు,కలశం వేలంపాట 26000 వెంకట సాయి యాదవ్, బెల్లపు చెరుకులు 5516 పృథ్వి రాజు దక్కించుకున్నారు. అలాగే లక్కిరెడ్డిపల్లి మూడు రోడ్ల కూడలి విగ్రహం వద్ద లక్ష రూపాయలు లల్లు యాదవ్ లడ్డును దక్కించుకున్నారు. విగ్రహ దాతలకు వినాయకుని విగ్రహ కమిటీ సభ్యులు గురు స్వామి వెంకటరమణ, టైపిస్టు వెంకటరమణ, హరి,చిన్న



కృష్ణయ్య,న్యాయవాది ఎంఎల్ రామచంద్రారెడ్డి, విజయ భాస్కర్, బసయ్య, యువకులు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్నీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి ఏర్పాటు చేశారు.

## కేశఖండన మహోత్సవంలో ఏడీసీసీ బ్యాంకు మాజీ ఛైర్మన్



**పామిడి-సూర్యవాస్తవం:** అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గం గుత్తి మండలం ఎంగిలిబండ గ్రామంలో కేశఖండన మహోత్సవానికి స్టోర్ డీలర్ పిలుపుమేరకు బాల వీరాంజినేయులు యాదవ్ కుమారుడు సాత్విక్ యాదవ్ కేశఖండన మహోత్సవంలో పాల్గొన్న ఏడిసిసి బ్యాంకు మాజీ ఛైర్మన్ పామిడి వీరాంజనేయులు, కత్రిమల ప్రభాకర్, దుర్గా ఫర్టిలైజర్స్ శ్రీనివాస్ ఆచారి, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



**నార్పల - సూర్యవాస్తవం:** మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 1997 - 98లో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణంలో ఆత్మీయ కలయికను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారికి చదువు చెప్పిన ఉపాధ్యాయలు పరమేశ్వర రెడ్డి, బేగం, పార్వతి, నాగలక్ష్మి, వెంకటస్వామి, ప్రసాద్, చంద్రశేఖర్ ,వెంకట నాయుడు, బయపరెడ్డి, నారాయణలను విద్యార్థులు శాలువాలు కప్పి సన్మానం చేసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులు అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం పాతిక సంవత్సరాల తర్వాత కలిసిన తాము ఎవరెవరు ఏం చేస్తున్నారు. ఎక్కడున్నారు అన్న కుశల సమాచారాలు ఒకరికొకరుఅడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉన్నత పాఠశాల ఆవరణంలో సామూహిక భోజనాలు చేసి సాయంత్రం వరకు ఆడుతూ పాడుతూ గడిపారు. ఒకరి యోగక్షేమాలు మరొకరు తెలుసుకొని తమతోపాటు చదువు కొని ఆర్థికంగా ఇబ్బందికరంగా ఉన్న వారిని ఆరోగ్యపరంగా ఇబ్బందికరంగా ఉన్న వారిని ఆదుకోవాలని నిర్ణయానికి వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో రసూలిల్లా, దస్తగిరి, శ్రీధర్, షేక్షావలి, లయన్ పటాన్ రసూల్ ఖాన్, బాబావలి, శ్రీనివాసులు, నరేష్ ,రాజశేఖర్ రెడ్డి, భాస్కర్ కుమార్ రాజా, నాగేంద్ర, రామానాయుడు, సాధిక్ ,సురేష్ ,జగదీశ్వర్ రెడ్డి, రఫీ, రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## చిన్మయ నగర్ రహదారికి మరమ్మతులు



**రాప్తాడు-సూర్య వాస్తవం:** రాప్తాడు మీదుగా చిన్మయనగర్ వెళ్లే దారి వరద నీరు ప్రభావంతో పూర్తిగా బ్లాక్ అయ్యింది. ఈ కారణంగా రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఉందని స్థానిక ప్రజలు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు విన్నవించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆదివారం టిడిపి రాప్తాడు మండల ఇన్చార్జ్ ధర్మవరపు మురళి పండ మేరు వంక ఉధృతిని పరిశీలించి రోడ్డు మరమ్మత్తు పనులు వెంటనే మొదలుపెట్టాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా రాప్తాడు మండల కేంద్రంలోని పండమేరు వంకకు కృష్ణ జలాలు వచ్చి చేరడంతో వంక పెద్ద ఎత్తున ప్రవహిస్తున్న విషయం తెలిసిందే..ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు ఆర్.రాజశేఖర్ రెడ్డి, ప్రసాద్, ఇన్చార్జి ఏవో శేఖర్ రెడ్డి సర్పంచ్ సాకే తిరుపాలు, పంచాయితీ రాజ్ డీఈ లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" రద్దు

**- జిల్లా ఎస్పీ పి జగదీష్**

**అనంతపురం క్రైం- సూర్య వాస్తవం:** ప్రతి సోమవారం అనంతపురం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని ఈనెల 16వ తేదీన మిలాద్- ఉన్-నబీ పర్వదినం సందర్భంగా రద్దు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. సెప్టెంబర్ 23 వ తేదీన నిర్వహించే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వక్ఫ్ బోర్డు చట్టసవరణ విషయంలో
# ముస్లిం, మైనార్టీలకు మద్దతు



**హిందూపురంటౌన్ -సూర్యవాస్తవం:** అనంతపురం పట్టణంలోని స్వగృహంలో లోక్‌సభ సభ్యులు హిందూపురం ఎంపీ బీకే. ప్రార్థసారథి అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారూఖ్ ఖాన్ ఆధ్వర్యంలో గోరంట్ల మైనారిటీ నాయకుడు సామాజిక సేవకుడు ఉమర్ ఖాన్ అధ్యక్షతన ఇండియన్ ముస్లిం మైనారిటీ డెవలప్‌మెంట్ మహబూబాషా సారథ్యంలో హిందూపురం గోరంట్ల అనంతపురం ముస్లిం పెద్దలు ముస్లిం ప్రజా సంఘాల అధ్యక్షతన వినతి పత్రం అందజేశారు.

సభ్యులు హిందూపురం ఎంపీ బీకే. ప్రార్థ సారథి మాట్లాడుతూ ఖచ్చితంగా తెలుగు దేశం ప్రభుత్వం ముస్లింల మనోభావాలను గౌరవిస్తుందని ముస్లిం లకు బాసటగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఉమర్ ఫారూఖ్ ఖాన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్ధంగా నూతన చట్టాలు అమలుపరచాలి అని ఏక గ్రీవంగా ముస్లిం సమాజానికి సంభందించిన ముస్లింలు దానం చేసిన ఆస్తులపై కేంద్ర ప్రభుత్వం పెత్తనం సహించమని వక్ఫ్ బోర్డ్ ఆస్తుల జోలికి రావద్దండి అని కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరిస్తూ గత పది సంవత్సరాలుగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఇష్టా రాజ్యంగా నూతన చట్టాలు అమలుపరిచి ప్రజల మనోభావాలు, ప్రజాభివృద్ధి కుంటి పడే విధంగా వ్యవహరిస్తున్నారని ప్రస్తుతం వక్ఫ్ బోర్డ్ ఆస్తులపై కన్నేసి నూతనంగా ఓ చట్టం తీసుకురావాలని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రయత్నించడం శోచనీయ మని దీన్ని వెంటనే విరమించుకోవాలని అంబానీ కబ్జా చేసిన వక్ఫ్ బోర్డు ఆస్తులను కాజేయటానికి జాతీయ ఆస్తులను కార్పొరేట్ సంస్థలకు కట్ట బెట్టినట్టు దాదాపు దేశవ్యాప్తంగా ఉన్న ముస్లిం లు దానం చేసిన ఆస్తులను అంబానీ అదానీ కార్పొరేట్ సంస్థ లకు కట్ట బెట్ట టానికి కేంద్రం ప్రభుత్వం కుట్ర పన్నిందని అఖిలభారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్ వివరించారు. ఈ సందర్భంగా ముస్లింల సంక్షేమం, వారి అభివృద్ధి కోసం అప్పటి ముస్లిం దాతలు దర్గాలకు మసీదులకు బీద ముస్లింల అవసరాలకు కొన్ని ఆస్తులు ఇవ్వడం జరిగింద న్నారు. ప్రస్తుతం అవి ప్రత్యేకంగా ప్రభుత్వ ఆధీనంలో ఉన్న వక్ఫ్ బోర్డ్ కింద ఈ ఆస్తులు ఉన్నాయన్నారు. ఈ ఆస్తులు వల్ల ముస్లింలు ఆధ్యాత్మిక అభివృద్ధితో పాటు ఆర్థికంగా ఎదగడానికి ఎంతగానో దోహద పడుతు న్నాయ న్నారు. ఇలా ముస్లిం లకు ఎంతగానో ఉపయోగ పడుతున్న వక్ఫ్ ఆస్తులను ప్రత్యేక చట్టం తీసుకువచ్చి దోచేయటానికి ప్రయత్నిం చడం ముస్లిం సమాజం చూస్తూ ఊరుకోదని దేశంలో ఉన్న 40 కోట్ల ముస్లింల మనోభావాలు దెబ్బతీసే విధంగా చట్టం అమలుపరిస్తే ముస్లిం లందరూ ఏకమై పోరాడుతామని హెచ్చరిం చారు. వినతి పత్రం అందజేస్తూ ఈ చట్ట సవరణ విషయంలో ముస్లిం లకు బాసటగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం సమాజం నాయకులు, సామాజిక సేవా సంఘాలు, అజమతుల్లా జిల్లా మైనార్టీ కార్యదర్శి, ఉస్మాన్ ఖాన్ అమానుల్లా, రఫీక్ ఫైరోజ్, సద్దాం ముజాహిద్ షఫీ, తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 2న స్వచ్ఛ భారత్ దివస్

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**



**అనంతపురం బ్యూరో -సూర్య వాస్తవం:** జాతిపిత మహాత్మాగాంధీ జయంతి రోజైన అక్టోబర్ 2వ తేదీన వారికి నివాళులు అర్పిస్తూ ఆరోజును "స్వచ్ఛ భారత్ దివస్" నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ఇందుకు 15 రోజులు ముందు నుండి స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని 2017వ సంవత్సరం నుండి నిర్వహిస్తున్నా మన్నారు. ఈ సంవత్సరం "స్వచ్ఛతా హీ సేవ" కార్యక్రమం 14 సెప్టెంబర్ నుండి 01 అక్టోబర్ వరకు "స్వభావ్ స్వచ్ఛతా - సంస్కార్ స్వచ్ఛత" అను ఇతివృత్తం ద్వారా నిర్వహించుకొనుచున్నామన్నారు. స్వచ్ఛత పట్ల మన స్వభవంలోనూ, సంస్కారం లోనూ మార్పు రావాల న్నారు. ఈ కార్యక్రమం 3 ముఖ్యమైన అంశముల ప్రాతి పదికన నిర్వహించబడుతోందని పేర్కొన్నారు. ఆ మూడు అంశాల్లో "స్వచ్ఛతాకి భాగీదారీ" ఒకటని, ఇందులో ప్రజల భాగస్వామ్యం, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో స్వచ్ఛత కార్యక్రమాలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. "సంపూర్ణ స్వచ్ఛత" రెండవదని, దీంతో బాటు "స్వచ్ఛతా లక్షిత్ ఎకాయి" క్లీన్లినెస్ టార్గెట్ యూనిట్స్" బ్లాక్ స్పాట్స్, ఇందులో మెగా శుభ్రత కార్యక్రమం ప్రజల భాగస్వామ్యంతో శుభ్రం చేయడం జరుగుతుందన్నారు. "సఫాయి మిత్రా సురక్ష శివిర్" మూడవదని, ఇందులో సఫాయి మిత్ర, క్లాప్ మిత్ర, శానిటేషన్ వర్కర్లకు హెల్త్ చెకప్ లు,వారికి వివిధ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు వారిని సత్కరించటం ఉంటాయన్నారు. ఈ స్వచ్ఛతా హి సేవ 2024 కార్యక్రమాలు మన జిల్లాలో అన్నీ గ్రామ పంచాయతీలు మరియు అన్ని మున్సిపాలిటీలలో 17-09-2024 నుండి 01-10-2024 వరకు రోజువారి కార్యక్రములు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో, స్వచ్ఛతా ప్రతిజ్ఞ, మానవ హారం, స్వచ్ఛతా పరుగు, సైకిల్ పరుగు, మారథాన్, ప్రభుత్వ కార్యాలయాలలో స్వచ్ఛత, అమ్మ పేరుతో ఒక మొక్క నాటడం, చెత్త దిబ్బలను లేకుండా చేసి చూడచక్కని ప్రదేశంగా చేయడం, మొక్కలు నాటడం, సెల్ఫీ పాయింట్ గా మార్చడం, చెత్తతో బొమ్మలు తయారు చేయడం, తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ పోటీలు నిర్వహించడం జరుగుతుందని, అందులో 1. ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛ వార్డుగా చేయడం, 2. ముగ్గుల పోటీలు, చెత్త నుండి కళాత్మక ఉత్పత్తులు తయారు చేయడం - స్వయం సహాయక సంఘాల సభ్యులకు -యువతకు భాగస్వామ్యం చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, 3. స్వచ్ఛతపై సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, డాన్సులు మరీ ముఖ్యంగా జానపదాలు, బుర్రకథలు, కోలాటం వంటి స్థానిక కళలు ప్రదర్శించడం, 4. పారిశుధ్య కార్మికులు, వారి కుటుంబ సభ్యులు తప్పక పాల్గొనేలా చూడడం, స్వచ్ఛత పై షార్ట్ ఫిల్మ్స్, రీల్స్ చేయటం, యువత స్వచ్ఛంద కార్యక్రమాలలో పాల్గొనడం, 5. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, డ్రాయింగ్, క్విజ్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున ప్రజలు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువతీ యువకులు, స్వచ్ఛంద సంస్థలు, సీనియర్ సిటిజన్స్, పారిశ్రామిక వేత్తలు, వ్యాపార సంస్థలు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని, స్వచ్ఛ అనంతపురం జిల్లాగా స్వచ్ఛ గ్రామాలు స్వచ్ఛ వార్డులుగా రూపుదిద్దుటకు సహకారాన్ని అందించాలని కోరారు. ఈ 15 రోజులలో మన గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా చేసి దేశ స్థాయిలో గుర్తింపు, అవార్డులు తీసుకొని రావడంలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగస్తులు కలిసికట్టుగా పాల్గొని స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని ఆయా మండలాల్లో విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్నీ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొనాలని సూచించారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం

**- ప్రజాసేవే పరమవధిగా పనిచేస్తున్న రాయదుర్గం జాతీయ మానవ హక్కుల సభ్యులు..**

**- 85 మంది కంటి, 12 మంది గుండె ఆపరేషన్లకు ఎన్నుకున్న శాంతిరాం హాస్పిటల్ సిబ్బంది**





**రాయదుర్గం - సూర్యవాస్తవం:** రాయదుర్గం పట్టణంలోని జాతీయ మానవ హక్కుల సంఘం సభ్యులు ప్రజాసేవే పరమవధిగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రాయదుర్గం పట్టణంలోని గర్ల్స్ హై స్కూల్ లో ఆదివారం జాతీయ మానవ హక్కుల సీఈవో రామచంద్ర, కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని రాయదుర్గం జాతీయ మానవ హక్కుల సభ్యులు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లా శాంతిరాం హాస్పిటల్స్ సిబ్బంది, అనంతపూర్ లక్ష్మణ్ భార్గవ్ ఆధ్వర్యంలో ప్రజలకు మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు లక్ష్మణ్ భార్గవ్, రాయదుర్గం జాతీయ మానవ హక్కుల సభ్యులు, ఈశ్వర్ సురేష్ రెడ్డి సుధా మోహన్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.... జాతీయ మానవ హక్కుల సీఈఓ ఆదేశాల మేరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు వారు తెలిపారు. రాయదుర్గం నియోజకవర్గంలో ఉన్న ప్రజలు దాదాపుగా 500 మంది చికిత్సలు చేసుకోగా, అందులోనుండి 85 మందికి కంటి ఆపరేషన్ల కొరకు, 12 మందికి గుండె ఆపరేషన్ కొరకు ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. రాయదుర్గం పట్టణం నుండి నంద్యాల జిల్లా శాంతిరాం హాస్పిటల్ వరకు రెండు బస్సులను నిర్వహించినట్లు వారు తెలిపారు. వీరికి ఆపరేషన్ చేయించి, వారి స్వగ్రామానికి చేర్చే విధంగా శాంతిరాం హాస్పిటల్ బాధ్యత తీసుకున్నట్లు మీరు తెలిపారు. రాబోయే రోజుల్లో ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేయటానికి, ప్రజల పక్షాన పోరాడటానికి, ప్రజల అన్యాయాలను ఎదుర్కోవ డానికి జాతీయ మానవ హక్కుల సంఘం ఎప్పుడూ అందుబాటులో ఉంటుంద న్నారు. ఉచిత మెగా వైద్య శిబిరానికి ప్రజలందరూ సహకరించారని మానవ హక్కుల సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ రెడ్డి, ఈశ్వర్, లక్ష్మిరెడ్డి, సురేష్ రెడ్డి, సుధా మోహన్, శివ, రుద్ర, రాముడు, బొమ్మక్క పల్లి గురుమూర్తి, మానవ హక్కుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## మాజీ ఎంపీపీ నడిపి ఓబయ్య మృతి

### -పలువురు నేతల సంతాపం



**దువ్వూరు– సూర్యవాస్తవం:** దువ్వూరుమాజీ మండల అధ్యక్షులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జెర్రీ నడిపి ఓబయ్య యాదవ్ (78) ఆదివారం తెల్లవారుజామున స్వర్గస్తులైనారు. నడిపి ఓబయ్య యాదవ్ ఎంపీపీగా ఐదు సంవత్సరాల పని చేశారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులుగా గుర్తింపు పొందారు. నడిపి ఓబయ్య అన్న కుమారుడు జెర్రీ హరికృష్ణ యాదవ్ బీసీ మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. నడిపి ఓబయ్య యాదవ్ మృతి చెందడంతో మండలంలోని నాయకులు ఆయనకు ప్రగాఢ సానుభూతి తెలిపారు రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ సలహాదారులు ఇరగం రెడ్డి తిరుపాల్ రెడ్డి, ఎంపీపీ జయ చంద్రారెడ్డి ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంచికలపాటి రమణయ్య, ఇరగంరెడ్డిశంకర్ రెడ్డి, వివి స్వామి, ఓబుల కొండారెడ్డి, సంఘన హరినాథ్ రెడ్డి, దండు చేన్న రాయుడు, పల్లె నాగిరెడ్డి, మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, గంగిరెడ్డి గారి భాస్కర్ రెడ్డి, మండలంలోని పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, టిడిపి నాయకులు నడిపి ఓబయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## జెర్రి నడిపి ఓబయ్య మృతికి

## రెడ్యం సోదరుల సంతాపం



**దువ్వూరు– సూర్యవాస్తవం :** దువ్వూరు మండలం పరిషత్ మాజీ అధ్యక్షులు, వైసిపీ మండలనేత, మాకు అత్యంత ఆప్తులు జెర్రి నడిపి ఓబయ్య యాదవ్ (78) మృతికి వైసిపీ నేత, ఏపీ ఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, వైసిపీ నేత, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి, దువ్వూరు మండలం సింగల్ విండో మాజీ అధ్యక్షులు తుమ్మల మస్తాన్ రెడ్డి లు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తపరిచారు. మండల కేంద్రమైన దువ్వూరులోని వారి స్వగృహంలో జెర్రి నడిపి ఓబయ్య మృతదేహంపై ఆదివారం ఉదయం రెడ్యం సోదరులు పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పారు. అనంతరం రెడ్యం సోదరులు మాట్లాడుతూ మంచి మనిషి నిగర్వి అందరిని ఆప్యాయంగా పలకరించే నడిపి ఓబయ్య మృతి అత్యంత బాధాకరమన్నారు. కుటుంబంలో జరిగే ప్రతి కార్యక్రమానికి మమ్మలను ఆహ్వానించే వారన్నారు. అలాంటి వ్యక్తి మరణించడం వ్యక్తిగతంగా రెద్య%శీ% కుటుంబానికి, పార్టీకి తీరని లోటు అని పేర్కొన్నారు. వారి కుటుంబానికి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ధైర్యం, స్థైర్యం, మనోనిబ్బరం ఇవ్వాలని రెడ్యం సోదరులు ప్రార్ధించినట్లు తెలిపారు.

## రూ.59 వేలకు గణేశుని లడ్డు వేలం





**వీరబల్లి– సూర్యవాస్తవం:** వీరబల్లి టౌన్‌లో గత తొమ్మిది రోజుల క్రితం వినాయకుడిని నిలబెట్టారు. ఆదివారం నిమజ్జనం సందర్భంగా సంఘం వాళ్ళ పల్లె పంచాయితీ చెందిన మాజీ సర్పంచ్ తుమ్మగింజల వెంకటరమణ కుమారుడు ఆంజనేయులు వినాయకుని లడ్డు వేలం పాటలో రూ.59 వేలకు పాట పాడడం జరిగిందన్నారు. గత సంవత్సరంలో కూడా 60000 పైబడి వేలంపాట పాడినట్లు సమాచారం. ఈ సందర్భంగా భక్తాదులు మాట్లాడుతూ వినాయకుని నిమర్జనం సందర్భంగా ఉద యం నుండి వినా యకునికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమానికి వందలాది మంది వచ్చి అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. బస్టాండ్ ఆవరణలో వినాయకుని నిమర్జనం చేయడం జరిగిందన్నారు. బస్టాండ్ ఆవరణంలో కూడా వినాయకుని విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అదే విధంగా మండల వ్యాప్తంగా కూడా ప్రతి గ్రామపంచాయతీలో వినాయకుని నిమర్జనం చేశారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈ కార్యక్రమానికి ఎస్ఐ మోహన్ నాయక్ బందోబస్తు నిర్వహించారు.

# విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కు

### - జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్



**మైదుకూరు - సూర్యవాస్తవం**

మైదుకూరు పట్టణం ఆకుల కాంప్లెక్స్ నందు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం వైయస్సార్ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్ మాట్లాడుతూ ఎన్నో, ఎన్నెన్నో పోరాటాలు, ప్రాణ త్యాగాల ఫలితంగా సాధించుకున్న విశాఖ ఉక్కును నష్టాలను కారణంగా చూపి ప్రైవేటుపరం చేయాలనుకోవడం చాలా దుర్మార్గకరమని, ఆనాడు విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో సమరశీల పోరాటాలు చేసి, 60 మంది ప్రజా ప్రతినిధులు తమ పదవులు తృణప్రయాంగ భావించి, పదవులకు రాజీనామాలు చేసి, ఉమ్మడి రాష్ట్రంలో 32 మంది పోరాట యోధులు తమ ప్రాణాలను సైతం త్యాగం చేయడం వలన సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటు పరం చేయాలనుకోవడం నాటి పోరాట యోధులను, ప్రాణాలను సైతం త్యాగం చేసిన త్యాగదనులను అవమానించడం తప్ప మరొకటి కాదని, నాడు కడప పార్లమెంటు స్థానం నుండి ఎంపీగా భారత కమ్యూనిస్టు సిపిఐ నుండి ప్రాతినిధ్యం వహించిన కమ్యూనిస్టు యోధుడు ఎద్దుల ఈశ్వర్ రెడ్డి గారి పోరాట పటిమ కూడా విశాఖ ఉక్కును సాధించడంలో ఎనలేనిదని, పోరాటాల ఫలితంగా, ప్రాణ త్యాగాల ఫలితంగా సాధించుకున్న విశాఖ ఉక్కు నిర్మాణానికి వందలాది మంది రైతులు వేలాది ఎకరాలను భూములను ఇచ్చి త్యాగం చేశారని, భూములు ఇచ్చిన రైతులకు నష్టపరిహారం విషయంలో గానీ, ఉద్యోగాల కల్పనలో గాని ఇంతవరకు న్యాయం జరగలేదని ప్రైవేటు పరం చేస్తే వారు అన్యాయమైపోతారని కావున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు కర్మాగారం ప్రైవేటుపరం కాకుండా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని, అవసరం అయితే అఖిలపక్షాన్ని తీసుకువెళ్లాలని అంతకు కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే, తెలుగుదేశం 16, జనసేన 2 మొత్తం 18 మంది ఎంపీలు ఎన్డీఏ కూటమికి మద్దతు ఇవ్వడం ద్వారానే నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ కేంద్ర ప్రభుత్వం అధికారంలో ఉన్నదని కావున విశాఖ ఉక్కు పరిరక్షణకు అవసరమైతే ఎన్డీఏ కూటమికి ఇస్తున్న మద్దతును సైతం ఉపసంహారించుకుంటామని గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు హెచ్చరిక చేయాలని, అలా హెచ్చరిక చేయని పక్షంలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లు చరిత్ర హీనులుగా మిగిలిపోతారని , మిమ్ములను తెలుగుజాతి క్షమించదని, చిన్న చిన్న నష్టాలను సాకుగా చూపించి ఈ కేంద్ర ప్రభుత్వం ప్రైవేటుపరం చేయాలని చూస్తా ఉన్నదని, ఈ చిన్న చిన్న నష్టాలు రావడానికి ప్రధాన కారణం కర్మాగారానికి సొంత ముడి ఇనుప ఖనిజం గనులు లేకపోవడమేనని ఇన్ని పదుల సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్ ను పాలించిన పాలకుల దృష్టి ఈ విశాఖ ఉక్కు కర్మాగారం పై ఏ పాటిదో అర్థమవుతున్నదని కావున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటుపరం కాకుండా చూడడంతో పాటు, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి మోడీ ఇనుప ఖనిజం గనులు సాధించుకోవాలని అలా చేయని పక్షంలో తెలుగుజాతి క్షమించదని మరియొకసారి తెలియజేస్తూ విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేస్తే వేలాది ఎకరాలను భూములు ఇచ్చి త్యాగం చేసి నిర్వాసితులైన రైతులు తీవ్రంగా నష్టపోతారని వారి పక్షాన ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం కలిసివచ్చే ఇతర రైతు సంఘాలతో, రాజకీయ పార్టీలతో, ప్రజా సంఘాలతో కేంద్ర, రాష్ట్రంలో పాలన చేస్తున్న కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా భవిష్యత్తులో తీవ్రమైన పోరాటాలను సైతం చేస్తామని తెలిపారు.

# ఆక్రమణదారుల నుండి చెరువులను కాపాడండి

### - కడప జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ



**మైదుకూరు– సూర్యవాస్తవం:**

కడప జిల్లాలో ప్రతి చెరువు 30 నుండి 40 శాతం విస్తీర్ణను దోపిడీదారుల ఆక్రమణకు గురైందని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆక్రమణదారుల నుండి పూర్తిగా విస్తరణను తొలగించి చెరువులలో పూర్తి స్థాయిలో నీటిని నింపాలని రైతు సేవా సమితి కడప జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ అన్నారు మైదుకూరులో రైతు సేవా సమితి నియోజకవర్గ ,మండల, పట్టణ నాయకులతో కలిసి మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో, పకృతిలో వచ్చిన మార్పుల వల్ల ప్రతి సంవత్సరం వర్షాలు వచ్చే సమయం మార్పు చెందుతుందని ఎక్కువ, తక్కువగా వస్తూ వరదలు, కరువులతో ప్రజల, రైతుల జీవన విధానాన్ని దెబ్బ తీస్తున్నదున ఇటువంటి పరిస్థితులలో వర్షం వచ్చిన పుడే లేదా పై రాష్ట్రాల్లో కురిసిన వర్షపు నీటిని ప్రాజెక్టు కాలువల ద్వారా మన రాష్ట్రంలోకి వచ్చిన పుడు చెరువులను నింపుకోవడం వల్లనే మన రాష్ట్ర ప్రజలను, రైతులను సాగు, తాగునీటి ఇబ్బందులు లేకుండా కాపాడుకోవచ్చని దీనికి ఏకైక మార్గం ఉన్నంతలో జిల్లాలో ఉన్న చెరువులను ఆక్రమ ణలన్నీ తొలగించి పూర్తిస్థాయిలో నీటిని నింపుకోవడమే మార్గమని రమణ అన్నారు. సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే రైతు సేవాసమితి ఆధ్వర్యంలో ప్రజలను, రైతులను, ప్రజా సంఘాలను భాగస్వాములు చేసుకొని సమస్య పరిష్కారం కొరకు దశల వారి ఆందోళన నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సేవాసమితి నాయకులు చొక్కాం సంజీవ రాయుడు, పాములేటి నరసింహ, మూలె రామాంజనేయరెడ్డి, శామీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేయడంలో చంద్రబాబు కార్యదీక్షపరులు

### - ముక్కా రూపానంద రెడ్డి



**రైల్వే కోడూరు -సూర్యవాస్తవం:**

అభివృద్ధిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యదీక్షపరులుని రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జి ముక్కారూపానంద రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఆకస్మికంగా తీవ్రంగా జరిగిన వరద ప్రాంతాలలో కంటికి నిద్ర లేకుండా ఆహారాన్ని పట్టించుకోకుండా వరద ప్రాంతాలలో చంద్రబాబు చేపట్టిన పనులు రాష్ట్ర ప్రజలను ఆలోచింప చేశాయని ఆయన అన్నారు. వయసులో పెద్దవారైనా బాధితులను ఆదుకోవడంలో ముఖ్యమంత్రి చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ప్రతి నష్టపోయిన కుటుంబాన్ని ఆదు కోవడంలో ఆయనకు చాటి రారని రూపానందరెడ్డి అన్నారు. ఉన్నఫలంగా వరదలు రావడంతో పంట నష్టాలు,ప్రాణ నష్టాలు కాకుండా అత్యంత జాగ్రత్త పడి ప్రజలను ఆదుకోవడంలో చంద్రబాబు ఎంతో కృషి చేశారని, కేంద్రం నుండి నష్టపరిహారాన్ని ఇవ్వడంలో నిత్య కృషివలుడని అన్నారు. రాజధానిని నిర్మించాలని తపన ఉన్న విజన్ కలిగిన నేతగా చంద్రబాబు పరిశ్రమలను రప్పించడంలోనూ , రాష్ట్ర పరిపాలనలో ఆయనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని రాష్ట్ర ప్రజలలో గుర్తింపబడ్డారని ఆయన పరిపాలన దక్షులని రూపానంద రెడ్డి కొనియాడారు. రాష్ట్రంలో హరిజన గిరిజన బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేస్తున్న కృషి ఎంతో ఉందని అలాగే అభివృద్ధిని సంక్షే మాన్ని రెండు కళ్ళుగా ఏర్పాటు చేసి ప్రజలకు సుభిక్ష పాలన చేయడంలో చంద్రబాబుకు సాటి రారని, గత ప్రభుత్వంలో చేయకూడని పనులు చేసి ప్రభు త్వాన్ని పోగొట్టుకున్నారని ఆయన వైసిపి పై దుమ్మెత్తి పోశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు ఆరవ శ్రీధర్, రాష్ట్ర తెలుగు యువత నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి, మంగంపేట తల్లెం రమణారెడ్డి తిరుపతి శేఖర్, కంచిరాజు రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

## యామల రాజా మృతి అత్యంత బాధాకరం

**రైల్వే కోడూరు - సూర్యవాస్తవం:** రైల్వే కోడూరు మండలంలోని ఎస్ కొత్తపల్లి గ్రామానికి చెందిన యామల రాజా (53) ఆకస్మికంగా మృతి చెందడం అత్యంత బాధాకరమైన విషయమని రైల్వే కోడూరు ఉప సర్పంచ్ తోట శివ సాయి అన్నారు. ఆదివారం మృతుడి నివాసానికి వెళ్లిన వైసీపీ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైల్వే కోడూరు ఉపసర్పంచ్ తోట శివ సాయిలు మాట్లాడుతూ వైసిపి రాజకీయాలలో యామల రాజా అత్యంత చురుకైన వ్యక్తి అని ముఖ్యంగా కొత్తపల్లిలో వైసిపి బలపడటానికి కారకులు యామల రాజా అని అన్నారు. ఆకస్మికంగా ఆయన మృతి చెందడం బాదాకరమైన విషయమని పార్టీకి చాలా నష్టమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాదరెడ్డి, స్థానిక సర్పంచ్ శైలజ, ఏపీ ఆర్ కంద్రిక ఎంపీటీసీ , వార్డ్ మెంబర్ శ్రీనివాసులు బుడిగుంటపల్లి సూరి



వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

# పరుగుపందేలకు హాజరైన పూతలపట్టు ఎమ్మెల్యే

**యాదమరి - సూర్యవాస్తవం** : చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, యాదమరి మండలం, ఎగువ పాతపాళ్యం గ్రామంలో ఎద్దుల పరుగు పందెం పోటీలు ఆదివారం ఘనంగా జరిగింది. ఎగువ పాతపాళ్యం గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఎద్దుల పరుగు పందెం పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన పూతలపట్టు శాసన సభ్యులు కలికిరి మురళీమోహన్‌ని మండల నాయకులు ఘన స్వాగతం పలుకగా, గ్రామస్తులు పుష్పాలు వెదజల్లి అపూర్వం ఆహ్వా నించారు. అనంతరం ఎద్దుల పరుగు పందెల పురస్కరించుకుని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ మాట్లాడుతూ





ఎద్దుల పరుగు పందెలను కేవలం వినోదంగా మాత్రమే చూడాలని, పరుగు పందెల సమయంలో వీక్షకులు అప్ర మత్తంగా ఉండాలని కోరారు. నిర్వహుకులు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని పూతలపట్టు శాసన సభ్యులు మురళీమోహన్ కోరారు. ఈ కార్యక్రమంలో యాదమరి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మురార్జీ యాదవ్, జిల్లా వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు విజయేంద్ర యాదవ్, మండల నాయకులు, కార్యకర్తలు, ఎగువ పాతపాళ్యం గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణా రాహిత్యాన్ని సహించేది లేదు

## - చిట్వేల్ మండల ఎన్డీఏ కూటమి కార్యకర్తల సమావేశం,

**రైల్వే కోడూరు-సూర్య వాస్తవం**
నియోజకవర్గంలో చిట్వేలిలో నిర్వహించిన కార్య కర్తలు సమావేశానికి ముఖ్య అతిథిలుగా రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి, స్థానిక ఎమ్మె ల్యే అరవ శ్రీధర్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరూ కూడా కూటమిని విచ్ఛిన్నం చేయలేరు, క్రమశిక్షణా రాహిత్యాన్ని సహించేది లేదని ముక్కారూపానంద రెడ్డి అని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికోసం దీక్షతో పనిచేయబోతున్నామని రైల్వే కోడూరు నియోజకవర్గ ఇంచార్జి ముక్కా రూపానందరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం చిట్వేలిలో కూటమి నేతలు, కార్యకర్తల సమావేశంలో రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ తో కలిసి పాల్గొన్నారు. ముఖ్య మంత్రి, జనసేన నేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నన్ను నమ్మి అభ్యర్థిని కేటాయిస్తే... నియోజకవర్గ ప్రజల సహకారంతో 20ఏళ్ల ఆరాచక పాలనకు చరమ గీతం పాడామ న్నారు. ఈ విజయం ప్రజలది, కార్యకర్తలదే వారికీ జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. అభివృద్ధికి నోచుకోని కోడూరు ను రాష్టంలోనే ప్రథమ స్థానం లో ఉంచుతామని అన్నారు. కార్యకర్తలు నా కుటుంబ సభ్యులు, వారికోసం ఏమైనా చేయడానికి సదా సిద్ధమే అన్నారు. మనం ఓడించిన పార్టీ మనలో మనకు కలతలు సృష్టించాలని చేసే ఏ ప్రయత్నం ఫలించదని పేర్కొ న్నారు. నా కుటుంబ సభ్యులు, నా కార్యకర్తలు జాగ్రత్తగా వ్యవహారిం చాలని, వారి మాయలో పడొద్దని అన్నారు. క్రమ శిక్షణతో కూడు కున్న పార్టీ మనదని, గీత దాటితే క్షమించడం ఉండదని అన్నారు. నియోజకవర్గం లోని ప్రజలు ఎంతో అభిమానాన్ని చూపి గెలిపిం చారాని వారి కోసం అహర్నిశలు కలిసి పని చేస్తానని శాసనసభ్యులు అరవ శ్రీధర్ పేర్కొన్నారు.



# ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖలో సెబ్ విలీనం..

**- మదనపల్లెలో ఎక్సైజ్ అధికారుల సంబరాలు..**
**- సీఎం చంద్రబాబు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర చిత్రపటాలకు పాలాభిషేకం: సీఐ రమేశ్ రెడ్డి...**




**మదనపల్లె క్రైమ్ - సూర్య వాస్తవం** : ప్రభుత్వం సెబ్‌ను రద్దుచేసి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖలో విలీనం చేయడంతో మదనపల్లెలో ఎక్సైజ్ అధికారులు ఆదివారం సంబరాలు జరుపుకున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సీఐ రమేశ్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమన్నారు. ఉన్నతాధికారుల సలహాలు, సూచనలు తూ. చా పాటించి వారి ఆదేశాలతో ఎక్సైజ్ శాఖ ద్వారా ప్రభుత్వానికి రాబడిని పెంచుతామన్నారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఉద్యోగస్తుల అభ్యర్ధనను మన్నించి, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరోను రద్దు చేయడం గర్వంగా ఉందన్నారు. రెండింటిని విలీనము చేసిన సుభ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, మరియు ఎక్సైజ్ శాఖామంత్రి కొల్లు రవీంద్రకు కృతజ్ఞతలను తెలియజేశారు. అలాగే స్టేషన్ కార్యాలయ బోర్డు ను ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ గా మార్చి గోడకు ఏర్పాటు చేశారు. అలాగే రానున్న రోజుల్లో మాతృశాఖకు ముందున్న సవాళ్ళను సమర్ధవంతంగా ఎదుర్కొని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖకు మంచి పేరు తెచ్చేలా బాధ్యతగా, ఐకమత్యంగా, ఉద్యోగులు విధులు నిర్వర్తించాలని సీఐ కోరారు.






# ఆటో ఢీకొని ముగ్గురికి తీవ్రగాయాలు

## - ఒకరి పరిస్థితి ఆందోళనకరం...



**మదనపల్లె క్రైమ్ -సూర్య వాస్తవం** : ఆటో ఢీకొనడంతో ముగ్గురు యువకులు తీవ్రంగా గాయపడిన సంఘటన ఆదివారం సాయంత్రం కాండ్లమడుగు క్రాస్ వద్ద జరిగింది. ప్రమాదానికి సంబంధించి బాదితుల కుటుంబీకులు, బి.కొత్తకోట పోలీసులు తెలిపిన వివరాలు... మదనపల్లె పట్టణం, సీటీఎం రోడ్డులోని, బాలాజీ నగర్లో ఉండే చాంద్ బాషా(28), అతని అన్నకొడుకు కైఫ్ వల్లి(10), అక్కడే ఉండే స్నేహితుడు మహిధర్(15)లు ముగ్గురు మంచి స్నేహితులు. వీరి ముగ్గురికి తెలిసిన బంధువులు సత్యసాయి జిల్లా తనకల్లులో డిన్నర్ ఇస్తుండడంతో బైకులో ఆదివారం అనంతపురం జిల్లా, తనకల్లుకు వెళ్లారు. బంధువులు డిన్నర్ ఇవ్వడంతో తృప్తిగా భోంచేసి తిరిగి ముగ్గురు ఇంటికి బైకులో వస్తుండగా, మార్గ మధ్యంలోని బి. కొత్తకోట మండలం, కాండ్ల మడుగు క్రాస్ వద్ద వీరి బైకును ఓ ఆటో వేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ బాధితులను స్థానికులు 108 లో చికిత్స కోసం మదనపల్లె కు తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు ముగ్గురికి మెరుగైన వైద్యం అందించి చాంద్బాషా పరిస్థితి విషమించడంతో కుటుంబీకులు బెంగళూరుకి తరలించారు. మహీధర్, కైఫ్ వల్లి జిల్లా ఆస్పత్రిలోనే చికిత్స పొందుతున్నారు. బీభత్కోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# డాక్టర్ గల్లా మాధవీ లతకు నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు



**బంగారుపాళ్యం- సూర్యవాస్తవం** : చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ తెలుగు ఉపాధ్యాయినిగా పని చేయుచున్న డాక్టర్ గల్లా మాధవి లతా కు యువతేజం ట్రస్ట్ కలాం విజన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో భాగంగా, తిరుపతి విశ్వం పబ్లిక్ స్కూల్‌లో సర్వేపల్లి రాధాకృష్ణ నేషనల్ ఎక్సె లెన్సె అవార్డును రాధాకృష్ణ గారి మనవడు సుబ్రహ్మణ్యం శర్మ, ద్రావిడ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కంకణాల రత్నయ్య చేతుల మీదుగా శనివారం ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా బంగారు పాళ్యం మండల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన హెచ్ఎం రాజేంద్రన్, ఉపాధ్యాయ ఉపాధ్యాయుని బృందం ఆమెకు అభినందనలు తెలియజేశారు.

# పారిశుధ్య పనులు ప్రారంభం



**బంగారుపాలెం - సూర్యవాస్తవం** : చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం కాటప్పగారిపల్లె పంచాయతీలో వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ పాలెం అనసూయమ్మ తెలిపారు. అదే రీతిలో శుక్రవారం పంచాయతీలో మురికి నీటి కాలువ పనులు ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. గతంలో పంచాయతీ అభివృద్ధి పట్ల ఆర్ బి కే భవనం, పైపులైన్ మరమ్మత్తులు, డ్రైనేజీ కాలువల నిర్మాణం, రోడ్డు పనులు కొన్ని నిర్మించినట్లు ఆమె వివరించారు. పంచాయతీలోని కాటప్ప గారి పల్లి ఎద్దుల వారి పల్లి గ్రామాల్లో మురికి నీటి కాలువల పరిశుభ్రత, వాటర్ ట్యాంకుల శుభ్రత, వీధిలైట్లు ఏర్పాటు చేస్తున్నట్లు పాల్యం అనసూయమ్మ తెలిపారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనపై కరపత్రాలు పంపిణీ



**చెన్నూరు - సూర్య వాస్తవం** :కడప జిల్లా చెన్నూరు మండలంలోని స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాదకద్రవ్యాల పక్షోత్సవాలలో భాగంగా ఏడవ రోజుఆదివారం జే.బీ.వీ.ఎస్. ది ప్రజర్వర్ సేవా సమితి ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జే.బీ.వీ.ఎస్. ది ప్రజర్వర్ సేవా సమితి వ్యవస్థాపకుడు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ అశోక్ మాట్లాడుతూ, మత్తు మాదకద్రవ్యాల వల్ల యువత మత్తులో తప్పుదోవ పడుతున్నారని అన్నారు. ఇలాంటి తరుణంలో మాదకద్రవ్యాల వల్ల ఎలాంటి అనార్ధాలు ఎదురవుతాయో, ఎలాంటి ఆరోగ్యపరమైన సమస్యలు వస్తాయో యువతకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉందని ఆయన అన్నారు. మాదకద్రవ్యాలు వాడడం వలన యువతి యువకులకు అలాగే ప్రజలకు కలిగే వివిధ నష్టాలు గూర్చి విషయాలను కరపత్రాల మీద ముద్రించి కడప నగరంలో ముఖ్య ప్రాంతాలైన పాత బస్టాండ్, కొత్త బస్టాండ్, రైల్వే స్టేషన్, రాజీవ్ పార్క్, శిల్పారామం తదితరులు ప్రాంతాల్లో నే కాకుండా అన్ని మండల కేంద్రాలలో కరపత్రాలు పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల యువతుల మంచి మార్పు వస్తుందన్న నమ్మకం కలుగుతుందని ఆయన తెలిపారు. ఈ నమ్మకంతో మాకందరికీ ఎంతో ఆనందంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతున్నదని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమరిటన్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు భరత్, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు సంస్థ సభ్యులైన శ్రీకాంత్, అరుణ్, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# కత్తిపోట్లకు గురైన నేతన్న మృతి

**- నాలుగు నెలలు మృత్యువుతో పోరాడి ఓడిన వైనం**

**- దేవలచెరువులో అలుముకున్న విషాదం...**



**మదనపల్లె క్రైమ్ – సూర్య వాస్తవం :** మదన పల్లె మాయాబజార్‌లో కత్తిపోట్లకు గురైన నేతన్న ఆదివారం మృతి చెందాడు. ప్రత్యతి కత్తితో పొడవడంతో పేగులు బయటకు వచ్చి నాలుగు నెలల పాటు ఆసు పత్రిలో మృత్యువు తో పోరాడాడు. చివరకు ఆదివారం తనువును చాలించాడు. చేనేత కార్మికుడు మృతితో దేవలచెరువులో విషా దం అలుముకుంది. ఘటనపై మదనపల్లి రెండవ పట్టణ సీఐ రామచంద్ర కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మదనపల్లి పట్టణం నీరు గట్టు వారి పల్లిలోనే మాయాబజారులో ఉంటున్న ఓ ప్రముఖ టిడిపి నేత ఇంట్లో కూలి మగ్గాలు నేస్తున్న మొలకలచెరువు మండలం దేవలచెరువుకు చెందిన సాంబశివ(30) స్థానికంగా ఉండే అల్తాఫ్ చెల్లెలితో అక్రమ సంబంధం కొనసాగిస్తున్నాడు అన్న అనుమానం పెనుభూతంగా మారింది. దీంతో ఆగ్రహం పెంచుకున్న అల్తాఫ్ పథకం ప్రకారం మగ్గాలు నేసి ఇంటికి వస్తున్న సాంబశివ పై మే మూడవ తేదీ మధ్యాహ్నం రెండు గంటల సమయంలో అల్కాఫ్ సాంబశివను కత్తితో పొడిచి దారుణంగా హత్య చేయడానికి ప్రయత్నించాడు. ఈ ఘటనలో సాంబశివ పేగులు బయటకు రావడంతో అపస్మారక స్థితికి చేరుకుని కుప్పకూలాడు. స్థానికులు గుర్తించి బాధితున్ని వెంటనే జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం అతని పరిస్థితి విష మించడంతో మెరుగైన వైద్యం కోసం కుటుంబీకులు బెంగళూరుకు తరలించారు. అక్కడ నాలుగు నెలల పాటు మృత్యువుతో పోరాడి వైద్యం అందించినప్పటికీ కోలుకోలేక చివరకు ప్రాణాలు ఆదివారం విడిచాడు. నేతన్నకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

# వాల్మీకి మహర్షి జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

**- విఆర్‌ఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పొదల నరసింహులు**




**మదనపల్లె క్రైమ్ – సూర్య వాస్తవం :** అక్టోబర్ నెల 17వ తేదీన జరగబోవు వాల్మీకి జయంతిని సెలవు దినంగా ప్రకటించి, వాల్మీకులను ఎస్టీలుగా చేయాలని వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి అధ్యక్షుడు పొదల నరసింహులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పొదల నరసింహులు మాట్లాడుతూ దేశంలోనూ, రాష్ట్రంలోనూ వాల్మీకులందరూ వాల్మీకి దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతామని ఎన్నికలకు వచ్చే ముందు అన్ని పార్టీల వారు వాగ్దానాలు చేస్తున్నారని, గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తరువాత ఇచ్చిన హామీని మరుగున పడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా టిడిపి కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబు నాయుడు వాల్మీకి జయంతి రోజున వాల్మీకులను ఎస్టీలుగా గుర్తిస్తున్నట్లు ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వాల్మీకులంతా రాష్ట్ర వ్యాప్తంగా ఎస్టీ హెూదా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం వాల్మీకి జయంతి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు మేకల విజయ్ మోహన్, రాష్ట్రీయ వాల్మీకి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు టేకుపల్లి శ్రీనివాసులు, అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కోటా రమణ, గౌరవ అధ్యక్షులు చిన్నం వెంకటరమణ, నరసింహులు, నిమ్మనపల్లి వాల్మీకి మండల నాయకులు చంద్రాయుడు, మహిళా అధ్యక్షురాలు గౌరమ్మ, మండల నాయకులు కమలాకర, మేకల శివ, యువజన విభాగం నాయకులు అంబులెన్స్ సూరి, మండల నాయకులు రాగి పిండి రమణ, జిల్లా నాయకులు చిన్నం శ్రీరాములు వాల్మీకి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు

**- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల-సూర్య వాస్తవం, ప్రతినిధి సెప్టెంబర్ 15:** ప్రతి సోమవారం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో నిర్వహించే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని ఈనెల 16వ తేదీన ఈద్ మిలాడినబి పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు దినం కావడంతో రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి వ్యయ ప్రయాసలకోర్చి జిల్లా కేంద్రానికి రావద్దని ఆమె ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## మంత్రి చొరవతో

# తాగునీరు, రోడ్లు ఏర్పాటు చేస్తాం



**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం:** లక్కిరెడ్డిపల్లి మండలం చాలా వెనుకబడిన మండలం అని ఇక్కడ గత ప్రభుత్వాలు ఎలాంటి అభివృద్ధి చేయలేదని రానున్న మూడు నెలల్లో మండలంలో రోడ్లు రవాణా,క్రీడల శాఖ మంత్రి ఆదేశాల మేరకు తాగునీరు, గ్రామాలకు రోడ్లు ఏర్పాటు చేస్తామని మంత్రి సోదరుడు నియోజకవర్గం నాయకుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.నేడు లక్కిరెడ్డిపల్లిలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం కార్యక్రమానికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విచ్చేస్తున్న సందర్భంగా లక్కిరెడ్డిపల్లిలో మొట్టమొదటిసారిగా గొప్ప బహిరంగ సభను 10వేల మంది కార్యకర్తలతో ఏర్పాటు చేస్తున్నారు.ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి మండలంలో తాగునీరు సమస్య తీవ్రంగా ఉందని 3 కోట్ల రూపాయలతో తొందర్లో తాగునీరు సమస్యలను మంత్రి పరిష్కరిస్తారని ఆయన తెలిపారు.డిసెంబర్ నెలలోపు ప్రతి పల్లెకు రోడ్లు ఏర్పాటు చేస్తామని లక్కిరెడ్డిపల్లి ఆర్టీసీ బస్టాండ్‌కు బస్సులు వచ్చేటట్లు డి.ఏం తొ మాట్లాడమని లక్కిరెడ్డిపల్లి మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల యువ నాయకుడు మాజీ ఎంపిటీసీ యనమల మదన్మోహన్,షఫీ నాయక్, కావలి ఆంజనేయులు, చెల్లు శ్రీనివాసులు, జెకే జయచంద్రారెడ్డి,జనార్దన్ రెడ్డి, అంజాద్ భాష, వెంకటేశ్వర్లు,చంద్ర,సునీల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుడిని దర్శించుకున్న వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి




**ప్రొద్దుటూరు– సూర్యవాస్తవం:** మున్సిపాలిటీ పరిధిలోని 6 వ వార్డు వైసిపి నాయకులు పంగా సురేష్ మరియు సన్నీ ఆధ్వర్యంలో ఎర్రన్న కొట్టాలలో ఏర్పాటు చేసిన వినాయకునికి ఆదివారం మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారిని దర్శించుకున్న ఆయన స్వామివారికి పూజలు నిర్వహించడంతో పాటుగా మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి యువ నాయకులు ద్వార్షల గురునాథ్ రెడ్డి, స్థానిక వార్డు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఇంజనీర్స్ దినోత్సవ పురస్కారాల ప్రదానం




**నంద్యాల-సూర్య వాస్తవం ప్రతినిధి:** భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి పురస్కరించుకుని ఆదివారం జాతీయ ఇంజనీర్ల దినోత్సవం నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక లయన్స్ క్లబ్ కార్యాలయంలో నిర్వహించారు.నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నిజాముద్దీన్ అధ్యక్షతన, పి వి సుధాకర్ రెడ్డి సౌజన్యంతో జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ రవి కృష్ణ ముఖ్య అతిధిగా పాల్గొని మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవిత విశేషాలు వివరించారు. అన్ని రంగాల పురోగతికి మూలకారకులు ఇంజనీర్లు అని అన్నారు. నిజాముద్దీన్ మాట్లాడుతూ దేశ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర విశిష్టమైనదని అన్నారు.ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఈ ఎస్ సి పాలిటెక్నిక్ కళాశాల సీనియర్ అధ్యాపకులు ఉమామహేశ్వరప్ప, జి.వి.రాజశేఖర్ రెడ్డి లను శాలువా,జ్ఞాపికలతో సత్కరించి, లయన్స్ క్లబ్ జాతీయ ఇంజనీర్స్ దినోత్సవ పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి శిరిగిరి రమేష్ , జిల్లా చైర్మన్లు రవి ప్రకాష్, చంద్రమోహన్, ఉపాధ్యక్షులు కూర ప్రసాద్, సోమేశు ల నాగరాజు,లయన్స్ క్లబ్ సభ్యులు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## విద్యార్థి ఫౌండేషన్ ఆశ్రమంలో

# చిన్నారి వర్షిత జన్మదిన వేడుకలు




**ప్రొద్దుటూరు-సూర్యవాస్తవం:** అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో సుబ్బి గారి వర్షిత 11వ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం చిన్నారి అమ్మానాన్న సుబ్బిగారి చంద్రశేఖర్ స్వర్ణ సహకారంతో విద్యార్థి ఫౌండేషన్ ఆశ్రమంలో కేక్ కట్ చేసి చిన్నపిల్లలకి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వికసిత ఫౌండేషన్ చైర్మన్ శూలం లక్ష్మీదేవి మాట్లాడుతూ ఇలా పుట్టినరోజు సందర్భంగా అన్నదానం చేయడం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు. అమ్మ హెల్పింగ్ హ్యాండ్ సభ్యులు శ్రీనివాసులు రెడ్డి కొండయ్య పాల్గొన్నారు.

## కన్నె గుంటలో

# ఉచిత వైద్య శిబిరం



**రైల్వేకోడూరు - సూర్యవాస్తవం:** రైల్వే కోడూరు మండలంలోని కే బుడిగుంటపల్లి పంచాయతీ కన్నె గుంటలో అయ్యప్ప స్వామి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని సీనియర్ జర్నలిస్టు సుదర్శన్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన గ్రామాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని గిరిజనులు అటవీ ప్రాంతంలో ఉన్న నేపథ్యంలో వారికి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మణికంఠ, హారిక జ్యోతి, సుస్మిత జ్యోతి తదితరులు పాల్గొని ఉచిత మందులను అందజేశారు. ఈ కార్యక్రమానికి దాదాపు 50 మందికి పైగా ఉచిత వైద్య సేవలను పొందారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )